ప్రజాశక్తి

గురువారం 1 మే 2025 1

అనంతపురం శ్రీ సత్యసాయి







◆ కార్మికులకు నష్టం చేసేలా ప్రభుత్వాలు, కార్పొరేట్ విధానాలు

◆ ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న కార్మిక సంఘాలు

◆ నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మే డే వేడుకలు

వార్త 3లో

నిరంతర పోరాటమే..!









వైసిపి గిరిజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా పురుషోత్తం

ప్రజాశక్తి-ఉరవకొండ



వైసిపి గిరిజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సాకే పురుషోత్తం ఎన్నికయ్యారు. పురుషోత్తం మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చినందుకు పార్టీ అధినేత జగన్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి, వైసిపి బలోపేతం కోసం అధిష్టానం సూచనల మేరకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు.

మజ్జిగ పంపిణీ

గుత్తి : అక్షయ తృతీయ పురస్కరించుకొని బుధవారం వాసవి మిత్ర బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీకూడలి, రాజీవ్‌గాంధీ సర్కిల్‌లో పాదచారులు, వాహనదారులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్‌రెడ్డి, వాసవి హరిప్రసాద్, విక్రమ్, కృష్ణమూర్తి, అశోక్‌రాజు, పాల్గొన్నారు.

4న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఎన్నికలు

అనంతపురం : ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఎన్నికలను బుధవారం నగరంలోని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యాలయంలో మే 4వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామునాయక్, సహాధ్యక్షుడు వేణుగోపాల్ ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. కావున ఉద్యోగులు విరివిగా పాల్గొని అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గౌరవ వేతనం ఇవ్వాలని వినతి

అనంతపురం : జిల్లాలో పని చేస్తున్న 120 మంది గోపాల మిత్రలకు 5 నెలలుగా గౌరవ వేతనం అందడం లేదు. దీంతో వెంటనే మంజూరు చేయాలని కోరుతూ బుధవారం గోపాలమిత్రలు సంబంధిత శాఖ జిల్లా అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రంగప్ప మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఆశాలు వచ్చిన తర్వాత గోపాలమిత్రలు జీవనోపాధి కోల్పో యారని తెలిపారు. గోపాలమిత్రలకు వెంటనే గౌరవ వేతనం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం

బొమ్మనహాల్ : బొమ్మనహాల్‌లో బుధవారం అశేష భక్తజనం గోవింద నామస్మరణ మధ్య శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం మూడు రోడ్ల కూడలి, పోలీస్ సర్కిల్ మీదుగా పాండురంగస్వామి ఆలయం వరకూ సాగింది. రథోత్సవం తిలకించడానికి కర్నాటక, ఆంధ్ర నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ఎస్ఐ నబిరసూల్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఛేంజ్ ఫర్ సొసైటీకి అంబేద్కర్ సేవా పురస్కారం

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఛేంజ్ ఫర్ సొసైటీకి దళిత హక్కుల పరిరక్షణ సమితి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా పురస్కారాన్ని ప్రకటించింది. అంబేద్కర్ జయంతి వారోత్సవాలు పురస్కరించుకుని బుధవారం డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఛేంజ్ ఫర్ సొసైటీ ప్రతినిధులు రోజా, భారతి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



పురస్కారం అందుకుంటున్న ఛేంజ్ ఫర్ సొసైటీ ప్రతినిధులు

సమాజంలో అసమానతలు తొలగిపోవాలి : జెసి



పెద్దవడుగూరులో సదస్సులో పాల్గొన్న జెసి శివనారాయణశర్మ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

గ్రామాల్లో అసమానతలు తొలగిపోయేలా ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ సూచించారు. మండలంలోని మిడుతూరు గ్రామ ఎస్సీ కాలనీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించగా జెసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగం మీకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఆర్థిక అసమానతలు తొలగిపోయేలా చూడాలన్నారు. అనవసరంగా ఎస్సీ, ఎస్టీ కేసులంటూ ముందుకెళ్లరాదన్నారు. పిల్లలను బాగా చదివించుకుని ఉన్నతంగా జీవించాలన్నారు. ఎస్సీ కాలనీల్లో డ్రెయినేజీ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుపై స్పందించిన జెసి ఎవరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకోలేరని, మీకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశానికి ఎంపిడిఒ గైర్హాజరు కావడంపై జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉషారాణి, హౌసింగ్ ఏఈ నెట్టికంటయ్య, ఎస్ఐ ఆంజనేయులు, ఆర్ఐ లహరిక, పంచాయతీ, రెవెన్యూ కార్యద ర్శులు అంజి, ఆంజనేయులు, రామేశ్వరరెడ్డి, సుదర్శనరెడ్డి, లక్ష్మీపతి, సుంకన్న, అనిల్ పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : ఎస్సీ, ఎస్టీలు వారి హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తహశీల్దార్ నాగరాజు సూచించారు. మండలంలోని బిఎన్.హళ్లి గ్రామంలోని రచ్చకట్టపై పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కుల వివక్ష, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లలను చదివించలేని పరిస్థితిలో ఉండే వారి పిల్లలను హాస్టల్‌లో చేర్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాము, ఈవోఆర్‌డి మురళి, తదితరులు పాల్గొన్నారు. అలాగే అర్బన్ సిఐ జయానాయక్ ఆధ్వర్యంలో చదం గ్రామ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌర హక్కులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, పోక్సో యాక్ట్, సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బెళుగుప్ప : ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని అనవసరంగా ఎస్సీ, ఎస్టీ చట్టాలను దుర్వినియోగపరచవద్దని తహశీల్దార్ షర్మిల, ఎస్ఐ శివ, ఎంపిడిఒ లక్ష్మీనారా యణ సూచించారు. మండలంలోని ఆవులెన్న గ్రామం ఎస్సీ కాలనీలో పౌరుల ప్రాథమిక హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వెట్టిచాకిరి, దౌర్జన్యాలు, బాల కార్మిక వ్యవస్థ గురించి తెలిపితే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసి మెలిసి ప్రశాంతంగా జీవించాలని, ఘర్షణలు, కక్షలకు తావివ్వొద్దన్నారు. అంబేద్కర్ ఆశయాల గురించి వివరించారు. కార్యక్ర మంలో వీఆర్వో వెన్నెల, పంచాయతీ పెద్దలు ఎర్రిస్వామి, వెంకటస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు

గుత్తి : పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఒ డి.ప్రభాకర్ సూచించారు. మండలంలోని అనగానిదొడ్డి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలందరూ కలిసి మెలిసి ప్రశాంతంగా జీవించాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. గ్రామం నుంచి ఎస్సీ కాలనీకు రహదారి ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. సభలో సిఎస్‌డిటి కె.సూర్య నారాయణ, అటవీ సెక్షన్ అధికారి నారపరెడ్డి, హౌసింగ్ ఏఈ సూర్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ అసిస్టెంట్ ఎస్.రాధాకృష్ణారెడ్డి, విఆర్ఒ వెంకటరాముడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిడి పుల్లారెడ్డి

నీటితొట్టెల నిర్మాణంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

గ్రామాల్లో మంజూరైన నీటితొట్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు క్షేత్ర, సాంకేతిక సహాయకులు చొరవ చూపాలని ఉపాధి హామీ ఏపీడీ పుల్లారెడ్డి ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో బారెన్‌హెబ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎపిడి మాట్లాడుతూ పశువులకు నీటితొట్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వద్దని, మూడు రోజుల్లో తొట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే 385 ఫారంపాండ్ల గుంతలను జూన్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి బీమా చేయించాలన్నారు. పని ప్రదేశంలో వడదెబ్బకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 2025-26కి ఉద్యానశాఖ కింద పండ్ల మొక్కలు పెంపొందించేందుకు రైతుల జాబితా తయారు చేయాలన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన జి.అబ్దుల్‌బాషాను సన్మానిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ నంగినేని భవాని, కమిషనర్ నయీమ్‌అహ్మద్, కౌన్సిలర్లు, నాయకులు

ఉద్యోగికి ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-గుంతకల్లు

విధి నిర్వహణలో సర్వీసు మొత్తంగా మచ్చలేని ఉద్యోగిగా జి.అబ్దుల్‌బాషా పని చేశారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ నంగినేని భవాని, కమిషనర్ నయీమ్‌అహ్మద్ కొనియాడారు. వీధి దీపాల సూపర్వైజర్ జి.అబ్దుల్‌బాషా ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయనను ముందుగా మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమిషనర్‌తో పాటు గుమ్మనూరు నారాయణస్వామి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆయన సేవలను మరి కొంత కాలంగా వినియోగించు కునేందుకు కౌన్సిల్‌లో తీర్మానం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పవన్‌కుమార్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ అనుమతులు సులభతరం : కమిషనర్

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలో నూతన గృహ నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేసిందని కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో గ్రామకంఠం, అనుమతి పొందిన లేఅవుట్లు, తదితర ప్రాంతాల్లో నివాస భవన నిర్మాణానికి పురపాలక సంఘం ద్వారా లైసెన్స్ పొందిన సాంకేతిక నిపుణుల ద్వారా స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే సుల భంగా, వేగవంతంగా, పారదర్శకంగా అనుమతులు పొందవచ్చు అన్నారు. ఐటిఐ, సివిల్ డిప్లొమో, బి.టెక్ సివిల్ పాసైన అభ్యర్థులు పురపాలక సంఘం ద్వారా లేదా ఎపిఒబిపిఎస్/ ఎపిడిపిఎంఎస్ లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ఇంజినీర్ల లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వీయ ధ్రువీ కరణ పథకం-2025 ద్వారా భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, నూతన ఎల్‌పిటి లైసెన్స్ కోసం మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ 9502852683 టిపిబిఒ కిరణ్ కుమార్‌ను సంప్రదిం చాలని తెలిపారు.

వేలం ద్వారా పంచాయతీకి పెరిగిన ఆదాయం

ప్రజాశక్తి-యాడికి

స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం అధికారులు వేలం పాట నిర్వహించారు. అందులో దినసరి మార్కెట్‌లో సుంకం వసూలును శివకోటి రూ. 4,00,600కు పాడి దక్కించుకు న్నారు. ఇందులో గతేడాది కంటే కేవలం రూ. 600 మాత్రమే అధిక ఆదాయం సమకూరింది. బస్టాండ్ ను రూ. 3,49,900కు రాజ దక్కించుకున్నాడు. గతేడాదితో పోలిస్తే రూ. 78 వేల పై చిలుకు ఆదాయం లభించింది. జంతువధశాలను రూ. 55,500కు నాగేంద్ర దక్కించుకోగా గతేడాది కంటే రూ. 23 వేల పై చిలుకు ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, ఈఓఆర్డీ శశికళ, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, ఉప సర్పంచి కాసా చంద్రమోహన్, పంచాయతీ సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాసులు, సెల్ పాయింట్ చాంద్‌బాషా, రహంతుల్లా వేలం పాటదారులు పాల్గొన్నారు.

3న ఆలయ భూముల కౌలుకు బహిరంగ వేలం

ప్రజాశక్తి- పామిడి

మండలంలోని నెమళ్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, ఈశ్వర, పోతులురాజు దేవస్థానాలకు సంబంధించిన వ్యవసాయ భూముల కౌలుకు మే 3వ తేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో కృష్ణయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల కాల పరిమితితో ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహిస్తామని ఈవో తెలిపారు.

పంట ఉత్పత్తులు కొనుగోలు చేయించండి

సిఎం చంద్రబాబుకు ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి

ప్రజాశక్తి-రాయదుర్గం

రబీ సీజన్‌లో ఈ క్రాప్ కింద నమోదు కాని పంట ఉత్పత్తులను సైతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించటానికి అనుమతులు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబును కలిసి విన్నవించారు. గత ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పొలాల్లో ఈ క్రాప్ బుకింగ్ చేసినందున రబీలో సాగైనా పంటకు ఈ క్రాప్ బుకింగ్ కాలేదని వివరించారు. కణేకల్లు మండలంలోని చిక్కణ్ణేశ్వరస్వామి వడియర్ చెరువు కింద రబీ సీజన్లో సుమారు 524 మంది రైతులు 1,486 ఎకరాల్లో వరి పంట సాగు చేసినట్లు వివరించారు. కావున ఈ క్రాప్ చేయని పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సేకరించేలా అనుమతులు ఇప్పించాలని విన్నవించారు.



సిఎం చంద్రబాబునాయుడుతో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ



అనంతపురంలో మేడే వేడుకల కోసం స్తూపానికి జెండాలు కడుతున్న సిఐటియు నాయకులు

నిరంతర పోరాటమే..!

◆ హక్కుల కోసం పిడికిలి బిగిస్తున్న శ్రమజీవులు
◆ కార్మికులకు నష్టం చేసేలా ప్రభుత్వాలు, కార్పొరేట్ విధానాలు
◆ ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న కార్మిక సంఘాలు
◆ నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మే డే వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కార్మికులు, కర్షకలు లేని సమాజాన్ని ఊహించుకోవడమే కష్టం. సమాజాభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకం. అలాంటి కార్మికులు నేడు అభద్రత భావంతో జీవనం సాగిస్తున్నారు. వెట్టిచాకిరీ, వివక్ష నేటికీ కొనసాగుతోంది. ప్రభుత్వాలు, పాలకులు మారినా కార్మికుల తలరాతలు మారడం లేదు. అమెరికాలోని చికాగోలో పని గంటల విధానం అమలు చేయాలని కోరుతూ కార్మికులు బలిదానం చేశారు. ఆ కార్మికుల పోరాట స్ఫూర్తికి నిదర్శనంగా మే 1తేదీన మేడేను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగా గురువారం నాడు 135వ మేడే వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేసుకున్నారు.
సమాజాభివృద్ధిలో కార్మికులు, కర్షకులు, శ్రామికుల సేవలు కీలకం. అలాంటి శ్రామికులు నేడు అభద్రతా భావంతో జీవనం సాగిస్తున్నారు. వెట్టిచాకిరి, శ్రమదోపిడీ కొనసాగుతోంది. పోరాడి సాధించుకున్న హక్కులను సైతం పాలకులు హరించి వేస్తున్నారు. పని గంటల విధానం కోసం అమెరికాలో 136 సంవత్సరాల క్రితం పోరాడి హక్కులను సాధించుకున్నారు. ఆ స్ఫూర్తితోనే మే ఒకటవ తేదీన మేడే కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆనాడు పోరాడి సాధించుకున్న పని గంటల విధానానికి స్వస్తి పలికేందుకు కార్పొరేట్లు, పాలకులు సిద్ధమవుతున్నారు. పని గంటలను పెంచేందుకు అవసరమైన విధానాలను అమలు జరిపేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సిద్ధమైంది. మేడే స్ఫూర్తిగా ఉద్యమిస్తామని కార్మిక సంఘాలు చెబుతున్నారు. ఈ మేరకు మేడే వేడుకలు, కార్యక్రమాలను గురువారం నాడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాలు సిద్ధమయ్యాయి.

కనీస వేతనానికి నోచని అసంఘటిత కార్మికులు

కనీస వేతన బోర్డు లేక 15 సంవత్సరాలకుపైగా అవుతోంది. ఈ బోర్డు లేక కనీస వేతనానికి అసంఘటిత రంగంలో పనిచేసేకార్మికులు నోచుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన బోర్డును నియమించి వేతనాన్ని సవరించాల్సి ఉంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దగా అదనపు భారం పడే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన బోర్డునే నియమించకపోవడంతో వేతన సవరణ జరగలేదు. పక్కనున్న కర్నాటకలో దీన్ని ఏర్పాటు చేసి కనీస వేతనం రూ.13 వేలు ఉంటోంది. దీంతో పక్క రాష్ట్రమైన కర్నాటకలో గార్మెంట్ పరిశ్రమలో పనిచేసే కార్మికుల వేతనం రూ.13 వేలకుపైగా ఉంటోంది. మూడు కిలోమీటర్ల ఇవతల హిందూపురం ప్రాంతంలోనున్న గార్మెంట్ పరిశ్రమల్లో అతి తక్కువ వేతనాలను ఇస్తున్నారు. దీన్ని సవరించాలని కార్మిక సంఘాలు కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

స్కీమ్ వర్కర్లు ఆందోళనలు

స్కీమ్డ్ వర్కర్ల పరిస్థితీ అదే రకంగా ఉంది. కనీస వేతనం రూ.24 వేలు ఇవ్వాలని కోరుతూ ఆందోళనలు చేపడుతూ ఉన్నారు. ప్రభుత్వాలు పెంచడం లేదు. ఇక వాటర్ వర్క్సులో పనిచేసే కార్మికులైతే వేతనాల కోసం నిరంతరాయంగా సమ్మెలు చేయాల్సి వస్తోంది. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు ప్రస్తుతం వేతనాల కోసం సమ్మెలోనున్నారు. పెంచే కథ ఎలాగున్నా నెలనెలా వేతనాలైనా ఇవ్వాలని ఆందోళనలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మిక దినోత్సవ ఏర్పాట్లు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. 136వ కార్మిక దినోత్సవ సంర్భంగా పెద్దఎత్తున కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఉదయం నుంచే వాడావాడనా ఎర్రజెండాలను ఎగురవేయడానికి ఏర్పాట్లు చేశారు. ఆయా కేంద్రాల్లో ఎర్ర జెండా తోరణాలను కట్టి, అలంకరించారు.



ఎస్ఐయు చర్చి నూతన కమిటీ సభ్యులు

ఎస్ఐయు చర్చి కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి అనంతపురం సిటీ

ఎస్ఐయు చర్చి కార్యవర్గ సంఘాన్ని బుధవారం ఎన్నుకున్నారు. చర్చి పాస్టర్ రెవ. డా॥ బి. సంపత్ విజయ కుమార్, కె.దేవరాజు, సుమంత్‌ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అధ్యక్షులుగా పాస్టర్ రెవ. డా॥బి. సంపత్ విజయ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా జె.జాకోబ్, సెక్రెటరిగా ఎం.ఫ్రాన్సిస్ ప్రభాకర్, ట్రెజరర్‌గా పిఎస్.విజయ్ కుమార్, యూత్ డీకన్‌గా ఎన్. విల్సన్, డి.సాల్మన్ రాజు, డి.సామ్యూల్ బాబు, సిహెచ్ విక్టర్ రాజ్ కుమార్, కె. ప్రభాకర్ దాస్, డి.మనోహర్ బాబు, పిఎస్.యేసయ్య, డి. శైలజ, పి.శ్యామలను ఎన్నుకున్నారు. చర్చి అభివృద్ధికి కృషి చేయనున్నట్లు నూతన సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు.

జెఎన్‌టియులో పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురము జెఎన్‌టియు పరిధిలో ఏప్రెల్ నెలలో నిర్వహించిన వివిధ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య పరీక్షలు విభాగం డైరెక్టర్ ఆచార్య నాగప్రసాద్ నాయుడుతో కలిసి బుధవారం విడుదల చేశారు. బీటెక్ నాలుగవ సంవత్సరం, రెండవ సెమిస్టర్ (ఆర్ 20), రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలలో 98.62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఉపకులపతి తెలిపారు. ఎంసిఎ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాల్లో 92.15 శాతం, ఎంబిఎ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ 88.47శాతం, ఎంఎస్‌సి ఒకటవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాల్లో 85.00 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఉపకులపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ఎపి.శివకుమార్, అడిషినల్ కంట్రోలర్స్ జి.శంకర్ శేఖర్ రాజు, డా॥ఎం.అంకారావు, డాక్టర్ ఎస్.శ్రీధర్ పాల్గొన్నారు. పరీక్షా ఫలితాల కోసం విద్యార్థులు జెఎన్‌టియు వెబ్ సైట్ www.jntuaresults.inను సంప్రదించాలని తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-యల్లనూరు

మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 253 మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దొడ్ల హనుమంత్, రమేష్ ఆధ్వర్యంలో కర్నూలు శ్రీ చక్ర ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి టిడిపి ఎస్సీ(మాల) కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకిరి కమలమ్మ, యల్లనూరు మండల జడ్పిటిసి బోగతి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిత లుగా హాజరయ్యారు. మారుముల ప్రాంతాలకు వచ్చి ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అని వారు తెలియజేశారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి అల్పాహారం, భోజన సౌకర్యాన్ని మాజీ ఎంపీటీసీ దొడ్ల చిన్న నరసింహులు ఆయన కుమారులు విలేకరి హనుమంతు, రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చికిత్సలు చేయించుకున్న వారిలో 53మందిని కంటికి, 21 మందిని గుండెకు, మోకాలు సర్జరీకి నలుగురు, జనరల్ సర్జరీ కోసం ఒకరిని ఆసుపత్రికి తరలించారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



గ్రామంలోని ఓ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రశాంత జీవనాన్ని సాగించాలి
కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-యల్లనూరు

గ్రామాల్లో ప్రజలు కలిసికట్టుగా ప్రశాంతంగా జీవనం సాగించాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలం 85 నిట్టూరు గ్రామంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ తదితరులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఆర్డీవోకు సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే మండలాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. వెనుకబడిన కులానికి సంబంధించిన వారు చదవడానికి ఆర్థిక స్తోమత లేకపోతే వారికి అనంత ఆణిముత్యాలు కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సర్పంచి శారద, ఎంపిటిసి శ్రీదేవి, ఎంపిపి పూజారి గంగాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న, తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో వాసుదేవ రెడ్డి, వీఆర్వో వినోద్ పాల్గొన్నారు.

అనంతలో “గోదావరి” ఒరవడి

◆ అనంత సిగలో “హెచ్‌పిఆర్ ల్కెట్ హౌస్ కమ్యూనిటీ” ◆ నాణ్యతా ప్రమాణాలు, కస్టమర్ల అభిరుచులకు పెద్దపీట
◆ పెట్టుబడికి భరోసా కల్పించేలా ప్రణాళికలు ◆ “గోదావరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్” అధినేత హెచ్.ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - అనంతపురం సిటీ





హెచ్.ప్రతాప్‌రెడ్డి

అనంత సిగలో కనీవిని ఎరుగని రీతిలో సరికొత్త ఒరవడితో కస్టమర్లకు సొంతింటి కలను నిజం చేయడానికి ముందుకు వచ్చింది “గోదావరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్” సంస్థ. ఆ సంస్థ ఛైర్మన్ హెచ్.ప్రతాప్‌రెడ్డి, మేనేజింగ్ డెరెక్టర్ డా॥కొండారెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఇదివరకు కనీవిని ఎరుగని రీతిలో కస్టమర్ల అభిరుచులకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. మొట్టమొదటి సారిగా గోదావరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అందిస్తున్న “హెచ్‌పిఆర్ ల్కెట్ హౌస్ కమ్యూనిటీ”లో ఎవ్వరూ అందించని సౌకర్యాలను అందిస్తున్నామన్నారు. “హెచ్‌పిఆర్ ల్కెట్ హౌస్ కమ్యూనిటీ”లో మూడు అపార్టుమెంట్లను పూర్తి స్థాయి అధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. తొలిసారిగా కమ్యునిటీలో తూర్పు, ఉత్తరం మఖద్వారంతో ప్లాట్ అందిస్తున్నట్లు చెప్పారు. 2 బికె, 3బికె ల్కెట్ హౌస్ కమ్యునిటీ అత్యద్భుంగా ఉంటాయన్నారు. నాలుగు కార్నర్లలో ఎలివేషన్, ప్రతి కారు పార్కింగ్ వద్ద ఎలక్ట్రికల్ కార్ ఛార్జింగ్ పాయింట్, 1 కెవి ఇన్వర్టర్ అందిస్తున్నట్లు తెలిపారు. అపార్టుమెంట్ కార్నర్‌లో గార్డెన్ ఏర్పాటు, అదే క్రమంలో మెయిన్‌డోర్‌కు ప్రయివేటు కారిడార్స్‌ను ఏర్పాటు చేసేలా డిజ్కెన్ చేసినట్లు చెప్పారు. “హెచ్‌పిఆర్ ల్కెట్ హౌస్ కమ్యూనిటీ”ని బ్లాక్ ఎ,బి,సిగా రూపొందిస్తున్నట్లు చెప్పారు. టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, తపోవనం, శ్రీకంఠం సర్కిల్, బస్టాండ్, రైల్వేస్టేషన్ నుంచి ఐదు పదినిమిషాల్లో చేరుకునేలా బెంగళూరు, హైదరాబాద్ హైవేకు దగ్గరలో బళ్లారి రోడ్డులోని బాబా గుడికి అతి సమీపంలో పూర్తి స్థాయి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అహుడా నిబంధనలతో అందిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంలో బ్లాక్ ఎ లో 90, బిలో 60, సిలో 90 ప్లాట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాణ్యతలో ఎక్కడా రాజీలేకుండా నిపుణల పర్యవేక్షణలో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో వాస్తు, వెంటిలేషన్, క్లబ్ హౌస్, సూపర్ మార్కెట్, వాకింగ్ ట్రాక్, వాటర్ పౌంటేన్, షటిల్ కోర్టు, సోలార్ ఫెన్సెంగ్ వాల్, గ్యాస్ పైప్‌లైన్, సిసి కెమెరాలు, సెక్యూరిటీ, రెండు ప్రధాన ద్వారాలు, గ్యారేజ్ చూట్, ఏటిఎం, స్విమ్మింగ్ పూల్, జిమ్, గెస్ట్ రూం, సెలూన్ తదితర అన్ని రకాల సౌకర్యాలతో ఆధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. గోదావరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌లో పెట్టుబడికి బరోసా కల్పించేలా బుకింగ్ రోజు నుండి ఇంటి బాడుగను ఇచ్చేవిధంగా ప్రణాళికతో ముందుకువెళుతున్నట్లు చెప్పారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించటంతో పాటుగా పలువురికి ఉపాధి కల్పంచటం సంతోషకరంగా వుందని తెలిపారు.

గోదావరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ప్రస్థానం...

గోదావరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ద్వారా కందుకూరు, ధర్మవరం, అనంతపురం పలు ప్రాంతాల్లో నిర్మాణాలు విజయవంతంగా చేపట్టినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితులుగా తమ తండ్రి కందుకూరు వాస్యవ్యులు హోతూరు కొండారెడ్డి అందరికీ సుపరిచితులని తెలిపారు. ఆయన బిల్డర్స్‌గా, డెవలపర్స్‌గా వేసిన పునాది గోదావరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అన్నారు. 1984 నుంచి నాన్న ఈ రంగంలో రాణిస్తున్నారన్నారు. ఆయనతో పాటు మక్కువతో 1996 నుండి పూర్తి స్థాయిలో తాను వ్యాపార రంగంలో అడుగుపెట్టినట్లు తెలిపారు. తొలుత కందుకూరులో రెండెకరాల నుంచి మొదలైన ప్రస్థానం నేడు ప్రజల ఆదరణతో ఉన్నత స్థాయికి చేరిందన్నారు. జిల్లాలో గోదావరి రూపొందించిన హెచ్‌పిఆర్ లగ్జరీ హోమ్స్, లిటిల్‌ఒక్స్ రెసిడెన్సీకి మంచి ఆదరణ లభించిందన్నారు. ఇదే క్రమంలో “హెచ్‌పిఆర్ ల్కెట్ హౌస్ కమ్యూనిటీ”కి ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సింహాచలం ఘటనపై రాజకీయం తగదు

ప్రజాశక్తి-అనంతపురం



సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి మృతి చెందిన అంశాన్ని రాజకీయం చేయడం దుర్మార్గమని ఎపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు ధ్వజమెత్తారు. నగరంలోని టిడిపి కార్యాల యంలో బుధవారం ఆయన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం, సిఎం చంద్రబాబు వెంటనే స్పందించి మంత్రులను అక్కడికి పంపారన్నారు. అలాగే బాధ్యులను శిక్షిస్తామని తెలిపారన్నారు. అయితే ఈ అంశాన్ని వైసిపి అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు రాజకీయం చేయడం దారుణమన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, వారి మాటలను నమ్మేస్థితిలో లేరన్నారు. ఇకనైనా వైసిపి చెత్త రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

పెద్దవడుగూరు : మండలంలోని కాశేపల్లి టోల్ ప్లాజా వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. ఆర్టీసీ బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుండగా టోల్‌ప్లాజా వద్ద ముందు వెళ్తున్న లారీనీ క్రాస్ చేస్తున్న సమయంలో బస్సు ఢీ కొంది. దీంతో ముందు భాగంలో ఉన్న గుత్తికి చెందిన దశకంఠేశ్వరరెడ్డి, పావని ప్రవల్లిక, కర్నూలుకు చెందిన సోహె ల్, నవీన్, ఆత్మకూరుకు చెందిన శరత్‌తో పాటు మరో ఇద్దరు సల్పగాయాలతో బయటపడినట్లు చెప్పారు. వీరిని 108 వాహనంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

బైక్ బోల్తా.. విద్యుత్ లైన్‌మెన్‌కు గాయాలు

బెళుగుప్ప : మండలంలోని రామసాగరం, తగ్గుపర్తి గ్రామాల మధ్య హంద్రీనీవా కాలువ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో రంగస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిసిన వివరాలు.. కూడేరు మండలంలోని ముద్దలాపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్‌గా పని చేస్తున్న రంగస్వామి ముద్దలాపురం నుంచి అత్తగారు ఊరైన బెళుగుప్ప మండలంలోని సీర్పి గ్రామానికి ఉదయం బైక్‌పై బయల్దేరాడు. మార్గమధ్యలో హంద్రీనీవా కాలువ వద్ద అదుపు తప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

రాయదుర్గం : డి.హీరేహాల్ మండలంలోని పాతహడగలి గ్రామా నికి చెందిన రైతు బోయ నాగేంద్రకు చెందిన ఎద్దు బుధవారం పిడుగుపాటుకు గురై మృతి చెందింది. వివరాలు.. పాతహడ గలి గ్రామంలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఉరుము లు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఆ సమయంలో నాగేంద్ర ఇంటి పక్కనే పిడుగు పడటంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. రూ. 1.2 లక్షలు పెట్టి జత ఎద్దులు కొనుగోలు చేశానని, వాటిలో పిడుగుపాటుకు గురై ఒక ఎద్దు మృతి చెందిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పామిడి

పామిడి, గుత్తి మండలాల టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ బుధవారం మండలంలోని అనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానించిన గ్రామస్తులు

ఘనంగా బసవేశ్వరస్వామి జయంతి వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

అఖిల భారత వీరశైవ మహాసభ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, జిల్లా వీరశైవ సమాజం అధ్యక్షులు ఎంజి.రాజు ఆధ్వర్యంలో బుధవారం నగరంలో జగజ్యోతి బసవేశ్వరస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టవర్ క్లాక్ వద్ద ఉన్న జగద్గురు, సంఘ సంస్కర్త బసవేశ్వరస్వామి విగ్రహానికి వీరశైవ సమాజం సభ్యులు పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం శ్రీబసవేశ్వరస్వామి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి మేళ తాళాల నడుమ టవర్ క్లాక్ నుంచి సుభాష్ రోడ్డు, లలితకళా పరిషత్, సప్తగిరి సర్కిల్, పాతూరు, ఐరన్ బ్రిడ్జి మీదుగా శ్రీపేట బసవేశ్వరస్వామి ఆలయం వరకూ ఊరేగించారు. ఊరేగింపులో వీరభద్ర విన్యాసాలు, నందికోళ్ల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. శ్రీపేటబసవేశ్వరస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వీరశైవ సమాజం గౌరవాధ్యక్షులు ఎల్.నాగన్న, ప్రధాన కార్యదర్శి గౌలి సతీష్‌కుమార్, కోశాధికారి జి.మల్లికార్జున, మఠం తిప్పేస్వామి, బి.ధనుంజయబాబు, బి.సుశీల, ఎం.ఇందిర, లింగేశ్వరి, జి.చంద్రశేఖర్, గౌలి బిదుకార్ గంగాధర్, ఏసీ నాగార్జున, జి.వీరేష్, సి.రవికుమార్, శివకోటి రాంభూపాల్, చిరంజీవి, విజయ్‌కుమార్ చౌదరి, బి.సుదేవ్, తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం బసవజయంతిలో పాల్గొన్న వీరశైవ లింగాయత్‌లు

ఉరవకొండ : సాంఘిక విప్లవకారుడు, సంఘసంస్కర్త బసవేశ్వరుడని వజ్రకరూరు తహశీల్దార్ నయాజ్ అహ్మద్, డిప్యూటీ తహశీల్దార్ నరేష్‌కుమార్ పేర్కొన్నారు. వజ్రకరూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, డిటి ఆధ్వర్యంలో బసవేశ్వరస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భారత సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత మల్లికార్జున, హాజీ పట్టా ఖాజాపీరా, బెంజిమెన్, శ్రీనాథ్‌గౌడ్, మండల సర్వేయర్ మంజుల, జనసేన మండల కన్వీనర్ కేశవ్, వీఆర్వో భరత్ హాజరై బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విడపనకల్లు మండలంలోని గడేకల్లు గ్రామంలో వీరశైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో బసవవేశ్వరుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం మేళ వాయిద్యాలు మధ్య బావి నుంచి గంగాజలం తీసుకొచ్చి రామలింగేశ్వరఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం బసవేశ్వర చిత్రపటాన్ని ఎద్దుల బండిపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు.

పెద్దవడుగూరు : పెద్దవడుగూరులో బసవ జయంతి ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వీరశైవ లింగాయత్ మహిళలు పురవీధుల గుండా బోనాలను ఊరేగించారు. బసవ చిత్రపటానికి పాలాభిషేకం చేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం పురవీధుల్లో నందికోలాటం నిర్వహించారు.




వైసిపి అధినేత జగన్‌తో శైలజానాథ్

శింగనమల నియోజకవర్గం వైసిపి సమన్వయకర్తగా శైలజానాథ్

ప్రజాశక్తి-శింగనమల

వైసీపీలో శింగనమల అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్తగా మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను నియమిస్తూ ఆ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్‌లో ఉన్న శైలజానాథ్ గత ఫిబ్రవరిలో వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి వీరాంజనేయులు వైసిపి అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో శైలజానాథ్‌ను శింగనమల వైసీపీ ఇన్‌ఛార్జిగా జగన్ నియమించారు. శింగనమల నియోజకవర్గం నుంచి శైలు 2004, 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.



ఎడిసిసి బ్యాంకు, ఛైర్మన్ కేశరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పుట్లూరు మండల నాయకులు

ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

ఎడిడిసి బ్యాంక్ నూతన ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిని బుధవారం నగరంలోని ఆయన నివాసంలో మండలం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో బాలరంగయ్య, పుల్లారెడ్డి, శ్రీనివాసునాయుడు, దస్తగిరి ఉన్నారు. అలాగే ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కేశవరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ వెంకటేష్‌ను టిడిపి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి సుదర్శన్‌నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

2న ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు మే 2వ తేదీ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ బ్రహ్మసముద్రం, శెట్టూరు స్టేషన్ల పరిధిలో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను మే 2వ తేదీ ఉదయం ఎఈఎస్ రేవతి ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో వేలం వేస్తామన్నారు. ముందుగా ధరావత్తు రూ. 1000 చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

అంగన్వాడీ చిన్నారులకు పలకలు అందజేత

ప్రజాశక్తి-నార్పల

స్థానిక సుల్తాన్‌పేట అంగన్వాడీ కేంద్రం-1లో బుధవారం చంద్రలేఖ, గంగాధర్(కానిస్టేబుల్) దంపతులు చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి, సహాయకురాలు గీత పాల్గొన్నారు..

నూతన రథసారధులకు సన్మానం

అనంతపురం : ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్ బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటశివుడుయాదవ్, శ్రీధర్‌చౌదరి నూతన ఛైర్మన్లను ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఆదెన్న, రామలింగారెడ్డి, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ గౌసుమొయిద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎడిసిసి బ్యాంకు, డిసిఎంఎస్ నూతన ఛైర్మన్లను అభినందిస్తున్న జిల్లా అధ్యక్షులు

సిహెచ్‌సికు ఫ్రిజ్, ఐరన్ ర్యాక్స్ వితరణ

ప్రజాశక్తి-ఉరవకొండ


పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి బుధవారం గ్రీన్ కో ఫౌండేషన్ సహకా రంతో రిఫ్రిజిరేటర్, ఐరన్ ర్యాక్స్‌ను వైద్య సిబ్బందికి అందజేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా గ్రీన్‌కో ఫౌండేషన్ ప్రతినిధులు వీటిని ఆసుపత్రికి అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఎన్‌విఎస్.చౌదరి, గ్రీన్‌కో ప్రతినిధు సిఎస్ఆర్ వింద్ రామేశ్వరరావు, వేణుప్రసాద్, గ్రీన్‌కో రెన్యువబుల్ ఎనర్జీ అమిద్యాల ప్రై.లి. ప్రతినిధి అన్వర్, బాలాజీ, సాగర్, మహేంద్ర, రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్రిజ్, ర్యాక్స్ అందజేస్తున్న గ్రీన్‌కో ఫౌండేషన్ ప్రతినిధులు

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ నందకిశోర్

మండలంలోని ఎస్.కొండాపురం గ్రామ సచివాలయాన్ని బుధవారం ఎంపిడిఒ నందకిశోర్ సందర్శించి ఉద్యోగుల హాజరుతో పాటు పలు రికార్డులు, సర్వే రిపోర్టులను పరిశీలించారు. మన మిత్ర సిటిజన్ ఈకేవైసీ సర్వేను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. సమయపాలన పాటించాలని, ప్రజలతో మర్యాదగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కిశోరి వికాసంపై అవగాహన కల్పించాలి

పెద్దవడుగూరు : అంగన్వాడీ కేంద్రాల్లో కిశోరి వికాసంపై బాల బాలికలకు అవగాహన కల్పించేలా చొరవ తీసుకోవాలని సీడీపీవో సాజిదాబేగం సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శులతో కిశోరి బాలికల వికాసంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో ఎంపీడీవో బారెనసాహెబ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, శంషాద్ బేగం పాల్గొని బాల్యవివాహాల నిర్మూలణ, ఆరోగ్యం, బాలల హక్కులు, పోక్సో చట్టం, లింగ అసమానతలు, రక్తహీనత, తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల్లో వీటిపై అవగాహన కల్పించేలా ప్రతి కార్యకర్త చూడాలని తెలిపారు.

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాల్సిందే

ప్రజాశక్తి-అనంతపురం

ఆర్‌డిటి సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్(ఎఫ్‌సిఆర్‌ఎ)ను పునరుద్ధరించాలని నగరంలోని మాజీ సైనికులు ముక్తకంఠంతో కోరారు. మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న ఆధ్వర్యంలో ముందుగా వారు కలెక్టరేట్ ఎదుట ఉన్న ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఆర్‌డిటి సంస్థ పట్ల కేంద్రం వైఖరిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఆర్‌డిటి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సుమారు 55 ఏళ్లుగా కృషి చేస్తుందన్నారు. అలాంటి సంస్థకు అందే విదేశీ నిధుల ఖాతాను కేంద్రం ఆపడం దుర్మార్గమన్నారు. వెంటనే ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో ట్రెజరర్ టి.తిమ్మారెడ్డి, మహమ్మద్ ఇర్షాద్, సార్జంట్ రామ్‌గోపాల్, పి.సిద్ధన్న, ఎం.నరసింహులు, ఎస్.ఖాజామొహిద్దీన్, పెంచలయ్య, గొల్ల ఈశ్వరయ్య, ఈ.రంగారెడ్డి, వీరాచారి, బిఎ.హుస్సేన్, బాలస్వామి, బండి వెంకటరమణ, ఆర్ఎస్.నాగరాజు, హుస్సేన్‌బాషా, అబ్దుల్‌రజాక్, అబూసలేహా, మహమ్మద్‌గౌస్, ఎం.సుబ్బరాజు, సోహెల్, నూర్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

పోలీసుల వైఫల్యంతోనే రైలులో దోపిడీ..!

పలువురు జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులపై వేటు



ప్రజాశక్తి-గుత్తి

పట్టణ శివారులో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలులో జరిగిన దోపిడీ జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసుల వైఫల్యంతోనే జరిగినట్లు తెలుస్తోంది. దోపిడి ఘటనపై గుంతకల్లు డివిజన్ జీఆర్పీ ఎస్పీ రాహుల్ మీనా, ఆర్పీఎఫ్ కమాండెంట్లు చేపట్టిన విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. వారం రోజులుగా పది మంది వ్యక్తులు ఐదు బైకులపై రెక్కీ నిర్వహించి నట్లు సమాచారం. నాలుగేళ్ల క్రితం గుత్తి శివారులో ఔటర్‌లో నిలిపి ఉంచిన రైళ్లలోకి షోలాపూర్ గ్యాంగ్‌కు చెందిన దొంగలు చొరబడి దోపిడీలు చేశారు. దీంతో అప్పటి నుంచి గుత్తి శివారులోని పెద్ద బ్రిడ్జి వద్ద రోజూ ఇద్దరు పోలీసులను గస్తీకి ఉంచారు. అయితే గత సోమవారం రాత్రి పోలీసులు గస్తీకి వెళ్లలేదని తెలుస్తోంది. ఈ విషయం పసిగట్టిన దొంగలు తమ కార్యాచరణ అమలు చేశారు. ముందుగా ముఠాలోని ఇద్దరు సభ్యులు గుంతకల్లులో రైలు ఎక్కి బందోబస్తు పోలీసులు లేని కోచ్‌ల గురించి సమాచారం ఇవ్వడంతో మిగిలిన సభ్యులు నేరుగా ఎస్-2, 3, 5 బోగీల్లోకి చొరబడి చోరీకి పాల్పడినట్లు తెలిసింది. ఒకవేళ గుత్తి వద్ద పోలీసులు గస్తీకి వెళ్లి ఉంటే ఈ దోపిడీ జరిగేది కాదని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు.

అలాగే నిజామాబాద్-తిరుపతి(12794) ఎక్స్‌ప్రెస్ రైలులో బందోబస్తు ఉన్న పోలీసులు సైతం ఏసీ బోగీలో పడుకొని ఉండటంతో దోపిడీ దొంగలు సునా యాసంగా దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. తిరుపతిలో రైల్వే ఎస్పీ రాహుల్‌మీనా నేరుగా బాధితులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. రైలులో బందోబస్తు పోలీసులు లేరని బాధిత మహిళలు ఎస్పీకి వివరించారు. కాగా విచారణ జరిపిన పోలీసు ఉన్నతాధికారులు ఈ ఘటనకు బాధ్యులుగా రైల్వే జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులపై చర్యలకు ఆదేశించినట్లు తెలిసింది. సోమవారం అర్ధరాత్రి పలు ద్విచక్రవాహనాలు గ్రామం మీదుగా వెళ్లినట్లు లచ్చానుపల్లి గ్రామస్తులు పోలీసుల విచారణలో వెల్లడించారు.

నాగభూషణంకు ఇంటర్నేషనల్ బెస్ట్ లీడర్‌షిప్ అవార్డు

ప్రజాశక్తి-అనంతపురం


అవార్డుతో ఎండి నాగభూషణం

విశాఖపట్నం లైబ్రరీ హాల్‌లో ఇంటర్నేషనల్ సోషల్ అవార్డ్స్‌ని ప్రెస్‌క్లబ్ వెల్ఫేర్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వాసి ఎండి.నాగభూషణం ఇంటర్ నేషనల్ బెస్ట్ లీడర్ షిప్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఎండి నాగభూషణంకు అవార్డు వచ్చిన సందర్భంగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డాక్టర్ రామచంద్ర, రాష్ట్ర అధ్యక్షులు వల్లగొండ రామకృష్ణ, ముత్యాలు రాజ్, బోయ ఉమశంకర్ హర్షం వ్యక్తం చేశారు.


సిఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యేలు

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎ పునరుద్ధరణపై సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యేల వినతి

ప్రజాశక్తి-అనంతపురం

రాయలసీమ జిల్లాల్లో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక రకాలుగా విశేష సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్(ఎఫ్‌సిఆర్‌ఎ)ను పునరుద్ధ రించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సిఎం చంద్రబాబును కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటప్రసాద్, బండారుశ్రావణిశ్రీ అమరావతిలో సిఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థకు వచ్చే విదేశీ నిధుల పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆర్‌డిటి సేవలు నిలిచిపోయాయని, దీంతో రాయలసీమ జిల్లాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. సుదీర్ఘకాలంగా జిల్లాలో ఆర్‌డిటి సంస్థ అందిస్తున్న సేవలను వివరించి, ఆయా సేవలు యథావిధిగా కొనసాగాలంటే కేంద్రంతో చర్చించి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

'పది' ఫెయిల్ విద్యార్థులకు కోచింగ్

ప్రజాశక్తి-గుత్తి

పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో గురువారం నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ బి.రవినాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టులకు గుత్తి కోట ఉన్నత పాఠశాలలో, మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ, సోషల్ సబ్జెక్టులకు జడ్పీ బాలికల హైస్కూల్‌లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

నేటి నుంచి ఉచిత క్రీడా శిబిరం

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో గురువారం నుంచి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సీనియర్ క్రీడాకారులు జయకృష్ణ, సురేష్, దేవీప్రసాద్, ఉమర్ తెలిపారు. బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో 30 రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 6 నుంచి 8 వరకూ, సాయంత్రం 4:30 నుంచి 6:30 వరకూ శిక్షణ ఇస్తామన్నారు.

ఫర్టిలైజర్స్ డీలర్లకు శిక్షణ

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో బుధవారం విత్తన కొనుగోలు, అమ్మకాలపై ఎరువులు, ఫర్టిలైజర్స్ డీలర్లకు వ్యవసాయ అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎడిఎ ఎం.వెంకటరాముడు మాట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. అలాగే క్రయ, విక్రయాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గుత్తి, పెద్దవడుగూరు, యాడికి, శింగనమల మండలాల వ్యవసాయ అధికారులు ముస్తాక్‌అహ్మద్, మల్లీశ్వరి, మెహబూబ్‌బాషా, అన్వేష్‌కుమార్, టెక్నికల్ ఎఓ మెహరున్నీసా బేగం, గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, యాడికి, శింగన మల మండలాలకు చెందిన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ ఎం.వెంకటరాముడు

నూతన మోడల్స్‌కు కేరాఫ్

మయూరి టైల్స్, శానిటరీ షోరూం

అధినేత వై.రంగస్వామి

ప్రజాశక్తి అనంతపురం





అనంతపురం నగరం బళ్లారి రోడ్డు సాయిబాబా ఆలయం సమీపంలోని మయూరి టైల్స్ అండ్ శానిటరీ షోరూం సరికొత్త న్యూ మోడల్స్‌కు కేరాఫ్ అడ్రస్ అని షోరూం అధినేత వై.రంగస్వామి తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ షోరూం ప్రజల సౌకర్యార్థం బళ్లారి రోడ్డులో అధునాతన హంగులతో సొంత భవనంలో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను సొంతంగా షోరూంను ప్రారంభించి పదిమందికి ఉపాధి కల్పిస్తుండడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. మయూరి సంస్థను 13 సంవత్సరాల క్రితం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రారంభించి నట్లు తెలిపారు. గుంతకల్లు ప్రాంతానికి చెందిన రైల్వే ఉద్యోగి వై.శ్రీరాములు కుమారుడిగా సాధారణ ఉద్యోగిగా ఒక ప్రముఖ కంపెనీలో పనిచేసిన అనుభవంతో ప్రజలకు నాణ్యత నమ్మకంతో టైల్స్, శానిటరీవేర్ వస్తువులను అందిస్తున్నట్లు తెలియజేశారు. 13 సంవత్సరాలుగా ప్రజల ఆదరణతో ముందుకు నడుస్తున్న తాము నిరంతరం కస్టమర్ల అభిరుచులకు తగ్గ మోడల్స్‌ను నాణ్యతతో అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. తమ వద్ద క్యూటోన్, సింపులో, కెరోవిట్, సెరా, ఎల్‌వి, కలర్ టైల్స్ కంపెనీలకు సంబంధించి టైల్స్ శానిటరీ వేర్ వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రాడ్యుయేట్ చదివిన తాను తనవంతుగా పదిమందికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో సొంతంగా షోరూంను ప్రారంభించానని తెలిపారు. ప్రజల ఆదరణతో మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కషి చేస్తున్నట్లు తెలియజేశారు.

మే డే సందర్భంగా కార్మికులకు ఆటల పోటీలు

అనంతపురం : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా బుధవారం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నగర శివారులోని ఎస్టేల్‌లో ఎస్టేట్ హమాలీ యూనియన్ కార్మికులకు లాంగ్‌జంప్, హైజంప్, ఇరుసు ఎత్తే పోటీలు నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శి వై.వెంకటనారాయణ, భగత్‌సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం, 8 గంటల పని విధానం, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను వివరించారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటల, పోటీల్లో కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు సిఐటియు నాయకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్టీఆర్ శ్రీనివాసులు, వెంకట నారాయణ, సూర్యనారాయణ, హమాలీలు సాంబశివ, వన్నూరుస్వామి, పెద్దన్న, నాగరాజు, అనిల్, ధను, మహేష్, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించిన సిఐటియు నాయకులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఈగల్ సెల్ కోఆర్డినేటర్ హనుమంతు, తదితరులు

డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతి ఒక్కరూ మాదక పదార్థాల నిర్మూలనకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ఈగల్ సెల్ కోఆర్డినేటర్ హనుమంతు పిలుపునిచ్చారు. నగరంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐలో బుధవారం జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో నార్కోటిక్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో డ్రగ్స్ పెనుభూతమై యువతను నిర్వీర్యం చేస్తోందని, కావున ఏ ఒక్కరూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. డ్రగ్స్ గురించి తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా మెంటల్ హెల్త్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడితే పతనానికి దారితీస్తుందన్నారు. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న మాట్లాడుతూ మాదకద్రవ్యాల జోలికి వెళ్తే సామాజిక బహిష్కరణ చేస్తారని తెలిపారు. ఐటిఐ ప్రిన్సిపల్ రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మీ సమయాన్ని పూర్తిగా చదువుపై కేంద్రీకరించాలని సూచించారు. అనంతరం ఈగల్ క్లబ్ రూపొందించిన 'డ్రగ్స్ వద్దు బ్రో' అని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాలికల ఐటిఐ ప్రిన్సిపల్ నందకుమార్, ఐటిఐలకు చెందిన ట్రైనింగ్ ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డీతో రైతు రుణాలు రెన్యువల్ చేయాలి

వ్యకాసం , రైతు సంఘం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-గుంతకల్లు


కెనరా బ్యాంక్ మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న వ్యకాసం, రైతు సంఘం నాయకులు

రైతులు బ్యాంకులో తీసుకున్న పంట, బంగారు రుణాలను వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని కెనరా బ్యాంక్ మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పంటలు పండిస్తున్నా వివిధ కారణాలతో కష్టానికి తగ్గ ప్రతిఫలం రాకపోగా అప్పులు, ఆత్మహత్యలే మిగులుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించకపోవడం, పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్ ప్రకటించపోవడం బాధాకరమన్నారు. కావున బ్యాంకు అధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకుని రైతుల రుణాలను రెన్యువల్ చేయాలని కోరారు. బ్యాంకుల వద్ద రైతుల కోసం తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని, బ్యాంకులకు వచ్చిన సర్క్యులర్స్‌ను తెలుగులో నోటీస్ బోర్డులో పెట్టాలని, ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇవ్వాలని, పంట రుణాలు మార్టిగేజ్ (తాకట్టు) లేకుండా రూ. 5 లక్షల వరకూ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు డేనియల్, తిమ్మప్ప, రైతులు పాల్గొన్నారు.

పెనుకొండ వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం నాయకులు



రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ వైద్య కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మిట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉన్న ఫంక్షన్ హాల్ లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కమిషన్ వేయాలన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ఆపి 11 వేల క్యూసెక్కుల నీరు వచ్చే విధంగా కాలువ వెడల్పు చేయాలన్నారు. పరిశ్రమల కోసం సేకరించిన భూములలో పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు కల్పించాలని గొల్లపల్లి రిజర్వాయర్ నీళ్లు పెనుకొండ పట్టణ ప్రజలకు అందించాలని కియా పరిశ్రమలో అత్యున్నత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ దురుద్దేశం లేకుండా ఈ ప్రాంత అభివృద్ధి కోసం అన్ని విధాల చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో బంగారు, వజ్రాలు, ఇసుక, గాలిమరలు ఉన్న గ్రామాల యూనిట్లు తీసుకొని సంబంధిత గ్రామాల కుటుంబాలను భాగస్వాములు చేయాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గొర్రెలు, మేకలు అత్యధికంగా ఈ ప్రాంతాల్లో ఉన్నాయని గ్రామాలు గుర్తించి రుణ సహకారం అందించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా అనుసంధానంగా ఉన్న ఉరవకొండ రాప్తాడు అనంతపురం రూరల్ ధర్మవరం హిందూపురం పెనుకొండ పుట్టపర్తి కదిరి మడకశిర ప్రాంతాల్లో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన చెరువులు, కుంటలకు పూడిక తీసి ప్రతి ఏటా క్రిష్ణా జలాలతో నింపాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రవహిస్తున్న పెన్నా, చిత్రావతి, పాపాగ్ని, హగరి, జయ మంగలి, మద్దిలేరు నదులపై నిర్మాణాలు చేపట్టి నీటిని నిలబెట్టాలని వివరించారు. ఉపాధి హామీ పనులు ఏడాదికి 150 రోజుల పని కల్పించాలని వెనుకబడిన నాలుగు జిల్లాలకు 45 శాతం నిధులు కేటాయించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజలను చైతన్యం చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఏ.శ్రీనివాసులు, ఊట్కూరు నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఆకుతోటపల్లి నారాయణరెడ్డి, బాబు, ప్రజా సంఘాల నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఎంఐఎం పార్టీ సిరాజుద్దీన్, జై భీమ్ రావు పార్టీ అశ్వర్థ నారాయణ, ఎస్ నారాయణ, సద్దాం ఎస్ ఖాదర్ బాషా, రైతు సంఘం నాయకులు ఫక్రుద్దీన్, భవననిర్మాణరంగం వడ్డీ తిప్పన్న, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జిగా డి. వెంకటేశ్వర్ నాయక్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం సీనియర్ సివిల్ జడ్జిగా డి. వెంకటేశ్వర్ నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న మానిపాటి శ్రీధర్ శ్రీకాకుళానికి బదిలీ కాగా చిత్తూరు జిల్లా మదనపల్లి లో పనిచేస్తున్న డి వెంకటేశ్వర్ నాయక్ ను హిందూపురం సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజను వెంకటేశ్వర నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ సివిల్ జడ్జిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్

బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు అరికట్టాలని రెడ్స్ సంస్థ ప్రతినిధులు రవీంద్ర సూచించారు. రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా బాల్యవివాహాలను నిరోధించాలనే ఉద్దేశంతో పట్టణంలోని ఆలయాలు, మసీదు లు,చర్చిలలో అవగాహన కల్పించాలన్నారు.అనంతరం కదిరిలోని ప్రధాన దేవాలయాలు, మసీదులు, చర్చిలలో పోస్టర్లను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో రెడ్స్ సిబ్బంది మెహతాజ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యానికి శ్రీశ్రీ సరికొత్త సిరి

ప్రజాశక్తి-హిందూపురం

అభ్యుదయ భావానికి ఇంధనంగా జ్వలిస్తున్న ప్రజాకవి శ్రీశ్రీ అని తపన సాహిత్య వేదిక నిర్వాహకులు సడ్లపల్లె చిదంబరరెడ్డి అన్నారు. మహాకవి శ్రీశ్రీ 115 వ జయంతి సందర్భంగా బుధవారం అరసం, తపన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రచయితలు మాట్లాడుతూ కవి అనేవాడు అట్టడుగు ప్రజల కడగండ్లను, వారి అణచివేతలను కళ్లారా చూడాలని వారికి ఆలంబంగా నిలిచి వారి సమస్యలను సభ్య సమాజానికి తెలియజేయాలని అనడంతో పాటు భయమెరుగని తన కంఠంతో నినదించాడని తెలిపారు. అలాంటి భావజాలాన్ని ఆదర్శంగా తీసుకొని యుగాలుగా అణచివేతకు గురి అయినవారు ముందుకు పోవాల్సిన సమయంలో కొందరు వెనుక చూపులు చూడడం విచారించదగ్గ విషయమని ప్రముఖ కవి, కథకుడు, నవలాకారుడు సడ్లపల్లె చిదంబరరెడ్డి అన్నారు. అంతకుముందు కాశ్మీర్ లోని పెహల్గాం దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో అరసం అధ్యక్షులు సిద్దగిరి శ్రీనివాస్, కార్యదర్శి గంగాధర్, విశ్రాంత ప్రిన్సిపల్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం
అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ఎలాంటి అనారోగ్య సమస్యలూ లేకుండా సంతోషంగా ఉద్యోగవిరమణ చేయడం ఉద్యోగులు అదృష్టంగా భావించాలని అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి అభిప్రాయపడ్డారు. ఉద్యోగవిరమణ చేసిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తిని బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి గురుమూర్తిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ గురుమూర్తి పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారన్నారు. సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్బీ ఎస్ఐలు చౌదరి, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుతో ఆర్థిక ప్రగతి
కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని కలెక్టర్ టిఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ(డిఐఈపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్నిదరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు. పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద పట్టణ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఒ సమంత, ఎల్‌డిఎం రమణ కుమార్, కర్మాగారాల శాఖ అధికారి కె.కృష్ణమూర్తి, జిల్లా ఫైర్ ఆఫీసర్ హేమంత రెడ్డి, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

ప్రతిభా అధికారులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనపర్చికసుల పరిష్కారంలో చొరవ చూపిన సిఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ రత్న ప్రశంసాపత్రాలు అందజేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. ఏప్రిల్ నెలలో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో వివిధ నేరాల కేసుల్లో పరిష్కారం చూపినందుకు ఉత్తమ పనితీరు కనబరిచిన సీఐలకు, ఎస్ఐలకు కానిస్టేబుల్ లకు జిల్లా ఎస్పీ రత్న ఐపీఎస్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అందులో భాగంగా బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో బత్తలపల్లి పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ చోరీ కేసు ఛేదించడంలో పనితీరు కనిపరిచిన బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్, కానిస్టేబుళ్లు రామలింగయ్య, గోపాల్, అనిల్ కుమార్, ఆంజనేయులుకు జిల్లా ఎస్పీ వి రత్న ప్రశంసా పత్రాలను అందజేసి అభినందలు తెలిపారు.

త్వరితగతిన నిర్వాసిత రైతులకు నష్టపరిహారం

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జెసి

పజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జాతీయ రహదారుల విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు త్వరగతిన పరిహారం అందించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆర్డీవోలు పెనుకొండ ఆనంద్, పుట్టపర్తి సువర్ణ, కదిరి శర్మ, ధర్మవరం మహేష్‌తో పాటు సంబంధిత తహశీల్దార్లతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులకు సంబంధించి అదనంగా భూసేకరణ నిర్వహించడం జరిగిందన్నారు. భూమిని కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. 716 బి కొత్తకోట నుంచి గోరంట్ల, గోరంట్ల నుంచి హిందూపురం, ప్యాకేజ్ నెంబర్ 2 ఎన్‌హెచ్ బెంగళూరు – కడప – విజయవాడ ఎన్ హెచ్ 342 ముదిగుబ్బ పుట్టపర్తి, పుట్టపర్తి నుంచి కోడూరు, ఎన్ హెచ్ 42 బత్తలపల్లి ముదిగుబ్బ నుంచి కదిరికి సంబంధించి ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ వివరాలు పెండింగ్ పనులపై జేసీ ఆరా తీశారు. మంజూరైన నష్టపరిహారం అందించడంలో కుటుంబంలో పెండింగ్ ఉన్నట్లయితే కోర్టులో పరిహారాన్ని డిపాజిట్ చేయాలన్నారు. మొత్తం మీద పరిహారం అందించడంలో అలసత్వం చూపకుండా త్వరగతిన లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, పుట్టపర్తి తహశీల్దార్ కళ్యాణ్, కొత్తచెరువు డిటి బాలాంజనేయులు, హిందూపురం వెంకటేష్, తలుపుల రెడ్డి శేఖర్, కదిరి మురళీకృష్ణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాలు జీవితంలో భాగం కావాలి

జెవివి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ఎం.గేయానంద్



మాట్లాడుతున్న డా॥గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మానవుని నిత్య జీవితంలో పుస్తకాలు ఒక భాగం కావాలని అప్పుడే వైజ్ఞానిక సమాజాన్ని నిర్మించుకోగలమని మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా॥ఎం.గేయానంద్ తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జెవివి పుస్తక వారోత్సవాల చివరి రోజు బుధవారం టవర్ క్లాక్ దగ్గర ఏర్పాటుచేసిన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రముఖ సాహిత్య వేత్త శ్రీరంగం శ్రీనివాసరావు(శ్రీశ్రీ) జయంతి అన్నారు. సాహిత్యంతో సమాజాన్ని మేల్కొల్పిన మహానుభావుడు శ్రీశ్రీ అన్నారు. నాటి తరం గొప్ప నాయకులందరికీ ఆయన రచనలు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. పుస్తకాలను చదివేలా తల్లిదండ్రులు పిల్లల్ని ప్రోత్సహించాలన్నారు. శ్రీశ్రీ జయంతి రోజు పుస్తక ప్రదర్శన ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఎస్‌కెయు తెలుగు అధ్యాపకులు నానీల నాగేంద్ర తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాము, జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్, జిల్లా నాయకులు గాంగే నాయక్, విరుపాక్షి, రోగప్ప నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామిరెడ్డి కె.వీరరాజు నాయకులు తిరుపాలు, రామకృష్ణ, ముత్యాలు, ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బాబ్జాన్, ఎర్రిస్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

సత్యసాయి జిల్లా టిడిపి పార్టీ కార్యాలయాన్ని కదిరి నియోజకవర్గం శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పరిశీలించారు. బుధవారం మామిళ్ళకుంట క్రాస్ వద్ద జిల్లా పార్టీ కార్యాలయాన్ని, జిల్లా అధ్యక్షులు అంజనప్ప ఆహ్వానం మేరకు వెంకట ప్రసాద్ పరిశీలించారు. అనంతరం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో ఫర్నిచర్ కొరత ఉందని వాటిని సమకూర్చాల్సి ఉందని జిల్లా కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రత్నప్ప చౌదరి, మాజీ సర్పంచి చంద్రశేఖర్, విశ్వనాథ్, బద్రి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అనంతలో మాజీ సైనికుల ప్రస్థానం.!



ఓ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కెప్టెన్ షేకన్న



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సమస్యలపై వినతిని ఇస్తున్న కెప్టెన్ షేకన్న

సమసమాజం కోసం ఐక్యతగా ముందుకు...
మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్ షేకన్న

ప్రజాశక్తి-అనంతపురం

దేశ సంరక్షణకు ప్రాణార్పణకు సైతం వెనుకాడని వీరు సైనికుడు. సైన్యంలో ఉన్నప్పుడే కాదు.. అ బాధ్యత నుంచి వచ్చిన తర్వాత కూడా సమసమాజ స్థాపనలో తమవంతు పాత్రను పోషిస్తూ ముందుకు సాగుతున్నారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు ఏదో ఒక రూపంలో ఉపయోగపడాలన్న ఉద్దేశంతో మాజీ సైనికుల సంఘాన్ని ఏర్పాటు చేసుకుని దాని ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనంతపురం జిల్లాలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. మేడేను పురస్కరించకుని సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేకన్న ప్రజాశక్తికి పలు విషయాలు తెలియజేశారు.

అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం 19 మే 1982లో మేజర్ బైన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటైంది. కొంతకాలానికి చంద్రమౌళి అధ్యక్షతన కురుకుంట గ్రామంలో 110 మంది మాజీ సైనికులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ప్రభుత్వ స్థలంలో పట్టాలు ఇప్పించాం. 1996 నుంచి కొంతకాలం చిరంజీవి రెడ్డి సమర్ధవంతంగా అసోసియేషన్‌ను నడిపించారు. ప్రసాద్ అధ్యక్షతన అసోసియేషన్ కొనసాగింది. 2015 మార్చి నెలలో కెప్టెన్ దూదేకుల షేకన్న అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ మరింత పటిష్టంగా ముందుకు వెళ్లాలంటే సంఘంలోని అందరికీ పూర్తిగా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నాం. భారత కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా మంచి అనుభవం ఉన్న వికె.రంగారెడ్డి సహకారంతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాం. మాజీ సైనికుల పాలి క్లినిక్‌కు కావాల్సిన 14 సెంట్లు స్థలం కోసం అప్పటి జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌ను కోరగా ఆయన స్పందించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి స్థలం ఇచ్చారు. ప్రభుత్వ ధరతో 14 సెంట్ల స్థలాన్ని పాలిక్లినిక్ కోసం తెచ్చుకున్నాం. ఇప్పుడు అక్కడ కేంద్ర ప్రభుత్వం ద్వారా మాజీ సైనికుల కోసం పాలి క్లినిక్ హాస్పిటల్ నిర్మాణం జరుగుతోంది. 2018 సంవత్సరంలో అప్పటి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ప్రభుత్వ నిధులతో మాజీ సైనికుల సంఘం (118/1982 రిజిస్టర్ నెంబర్) కోసం ప్రభుత్వ నిధులతో సంఘం భవనాన్ని నిర్మించి ఇచ్చారు.

సైనికపురం ఒక మైలురాయి...

డిసెంబర్ 2017వ సంవత్సరంలో అప్పటి శాసనసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కూడేరు మండలం గొటుకూరు గ్రామ పంచాయతీ పరిధిలో 400 మంది మాజీ సైనికులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు స్థలం ఇంటి పట్టాలుగా మంజూరు చేయించాం. 2018 అక్టోబర్‌లో పయ్యావుల కేశవ్ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. అక్కడ నిర్మించబోయే గ్రామానికి సైనికపురంగా నామకరణం చేశాం. ఇప్పటికే ఇక్కడ పలు నిర్మాణాలు జరుగుతున్నాయి. కాలనీకి అవసరమైన మౌలిక వసతులనూ అందుబాటులోకి తెచ్చాం. 2024 ఆగస్టులో సైనికపురంలో 1500 మొక్కలు నాటాం. ఇక్కడ తాగునీరు, అంతర్గత డ్రెయినేజీల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

మాజీ సైనిక సంక్షేమ సంఘం ద్వారా బ్లడ్ క్యాంప్‌లు, కంటి, ఇతర ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేశాం. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాం. ర్యాలీ ఫర్ రివర్స్ కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛభారత్ లాంటి అనేక సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నాం. 2020 సంవత్సరం కరోనా సమయంలో మూడు వారాలపాటు కూరగాయలు కొన్న ధరకే అనంతపురం నగరంలోని 50 డివిజన్‌లలో ప్రజలకు పంపిణీ చేశాం. రంజాన్ తోఫా పేరుతో 400 పేద కుటుంబాలకు రూ.500 విలువైన సరుకులను ఉచితంగా అందించాం. మాజీ సైనికులు మరణించినప్పుడు, సర్వీస్‌లో ఉన్న సైనికులు వీర మరణం పొందినప్పుడు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. మాజీ సైనికుల భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి సంఘం తరపున తోడ్పాటును ఇస్తున్నాం. ఇన్ని గొప్ప పనులు సాధించడంలో తమకు మార్గదర్శకంగా నిలిచిన వికె.రంగారెడ్డిని సేవలు మరువలేనివని చెప్పారు. సంఘ కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శి కెప్టెన్ పట్నం ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కుమారస్వామి, జంగం శెట్టి సురేష్, ఇ.నాగిరెడ్డి, సెక్రటరీలు ఇ.రంగారెడ్డి, బి.పెంచలయ్య కె.నబీరసూల్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఆర్ఎస్.నాగరాజు, మహిళా నాయకురాలు సుశీలమ్మ, అబ్దుల్ ఖాదర్, అన్వర్ బాషా, బి.రవికుమార్, గొల్ల ఈశ్వరయ్య, హెచ్.హుస్సేన్ బాషా, ఎం. బషీర్ అహ్మద్, ఎస్.మహమ్మద్ గౌస్, వై.ప్రసాద్, టి. శివశంకర్, బిఎ.హుస్సేన్ తదితరలు నిరంతరం కృషి చేస్తూ తోడ్పాటు అందిస్తున్నారు.



కరీం రూఫ్ షీట్స్ ఫ్యాక్టరీ



రేకుల తయారీ యంత్రం



తయారైన రేకులు

నాణ్యతకు మారుపేరు కరీం రూఫ్ షీట్స్

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

షెడ్ ఏర్పాటులో మన్నిక కలిగిన రేకులు తయారు చేయడంలో తనకంటూ ప్రత్యేక స్థానం నిలుపుకున్న సంస్థ కరీం రూఫ్ షీట్స్ ఫ్యాక్టరీ. అనంతపురం రూరల్ పరిధిలో రాచానాపల్లి పాత రోడ్‌లో ఉన్న సంస్థ నాణ్యతతో కూడిన రేకులను అందిస్తూ ముందుకు సాగుతోంది. రూఫ్ షీట్స్ ఫ్యాక్టరీ యజమాని అక్బర్ మాట్లాడుతూ 2024 డిసెంబర్‌లో తాను, కుళ్లాయప్ప ఇద్దరం కలిసి దీనిని ప్రారంభించామన్నారు. తమ ఫ్యాక్టరీలో జెఎస్‌డబ్ల్యూ, జిందాల్ టాటా, ఇంద్రధనుష్ వంటి బ్రాండ్స్‌కు సంబంధించిన రేకులు తయారు చేస్తామన్నారు. కొనుగోలుదారునికి అవసరమైన కొలతలలో తమ వద్ద ఉన్న మిషన్లలో బెండ్ చేసి కట్ చేస్తామన్నారు. రూఫ్ షీట్స్ తయారీలో తనకు 26 సంవత్సరాల అనుభవం ఉందని తెలిపారు. ప్రస్తుతం తమ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 20 మందికి ఉపాధి ఇస్తున్నామని తెలిపారు. తమ తండ్రి బాబయ్య కూడా ఇదే వ్యాపారం చేయడం వల్ల తనకు మరింత అనుభవం వచ్చిందన్నారు. తమ వద్ద తయారు చేసిన షీట్స్‌ను హోల్‌సేల్ ధరలకు అమ్ముతామన్నారు.

కియా కారు ఇంజిన్ల చోరీ కేసులో పురోగతి

7 కంటైనర్లలో 672 కారు ఇంజిన్లు స్వాధీనం.?

ప్రజాశక్తి-పెనుకొండ

సంచలనం రేపిన కియా కారు ఇంజిన్ల చోరీ కేసులో పోలీసులు పురోగతి కన్పించారు. ఇంజిన్లను దాచిన ఏడు కంటైనర్లను సీజ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ కియా కార్ల పరిశ్రమలో 940 ఇంజిన్ల చోరీకి సంబంధించి మార్చి 19న పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసినదే. గత నెల 16న ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏప్రిల్ 25న ఏ1, ఏ4 మినహా మిగిలిన ఆరుగురు నిందితులను పోలీసు కస్టడీకి తీసుకుని 30వ తేదీ వరకు విచారించారు. ప్రత్యేక పోలీసు బందాలు ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రం చెన్నైలో దర్యాప్తు చేపట్టారు. చోరీకి గురైన ఇంజిన్లను ఏడు కంటైనర్లలో చెన్నైకి రవాణా చేయడంతో వాటిని పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు చెన్నైలో స్వాధీనం చేసుకున్న కంటైనర్లను పెనుకొండకు తీసుకువచ్చి ఆర్టీసీ డిపోలో నిలిపి ఉంచారు. అపహరించిన ఇంజిన్లు ఎక్కడ... ఎవరెవరికి విక్రయించారు. కొనుగోలు చేసిన వారు ఏపీ వాహనాలకు వినియోగిస్తున్నారన్న కోణంలో పోలీ సులు విచారణ చేస్తున్నట్లు విశ్వసినీ వర్గాల సమాచారం.



పెనుకొండ ఆర్టీసీ డిపోలో నిలిపి ఉంచిన కంటైనర్లు

ఒక్కొక్క కంటైనర్ లో 96 ఇంజన్లు..?

పోలీసులు సీజ్ చేసిన ఒక్కొక్క కంటైనర్‌లో 96 ఇంజన్లు ఉంటాయని సమాచారం. ఏడు కంటైనర్లలో 672 దొంగలించబడిన కారు ఇంజన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. కంటైనర్లలో ఇంజన్లు ఎన్ని ఉన్నాయనే వివరాలను పోలీసులు ఇంకా గోప్యంగా ఉంచారు. పోలీసుల సమగ్ర దర్యాప్తు అనంతరం నిజానిజాలు తేటతెల్లం అయ్యే అవకాశం ఉంది.

ఆర్డీటీకి మద్దతుగా కొనసాగిన ఆందోళనలు
కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన, వ్యవసాయం, సాగునీరు ఇలా అన్ని అంశాల్లోనూ ప్రజలకు తోడుగా నిలుస్తున్న ఆర్డీటీ కరువు జిల్లా అనంతపురానికి అండగా నిలుస్తోంది, ఇలాంటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం నాడు నిరసన కార్యక్రమాలు, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలు కొనసాగాయి. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'సేవ్ ఆర్డీటీ.. సేవ్ ఎడ్యుకేషన్' నినాదంతో విద్యార్థులతో కలిసి అనంతపురం టవర్‌క్లాక్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు ఎంతో ఉపయోగమైనవన్నారు. ముఖ్యంగా విద్యాభివృద్ధిలో ఆర్డీటీ పాత్ర ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. అలాంటి ఆర్డీటీకి చేయూతనిచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఆర్డీటీకి అండగా నిలవాలని కోరుతూ సేవ్ ఆర్‌డిటి జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) నాయకులు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌ను బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. జేఏసి నాయకులు షకీల్ షఫీ, వి.రాంభూపాల్, వెంకటశివుడు యాదవ్, స్వరూప, మచ్చా రామలింగారెడ్డి తదితరులు హాజరై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, క్రీడలు, ఉపాధి ఇలా అన్ని రంగాల ప్రజలనూ ఆదుకుంటోందన్నారు. అలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఎ రెన్యూవల్ నిలుపుదల చేయడం సరికాదని, తక్షణం దానిని పునరుద్ధరించాలని కోరారు. ఆర్డీటీకి మద్దతుగా నిలవాలని కోరుతూ ఎపిడబ్ల్యూజెఎ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు పాత్రికేయులు వినతిపత్రం అందించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జెఏసి నాయకులు

ఆర్డీటీని కాపాడుకుందాం

ప్రజాశక్తి బత్తలపల్లి

పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించిన ఆర్డీటీకి నిధులు ఆగిపోవడంతో సంస్థ కార్యాచరణ ఆగిపోనుందనిసంస్థను రక్షించుకునే బాధ్యత ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజానీకంపై ఉందని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాలు, వివిధ పార్టీలకి సంబంధించిన నాయకులు సేవ్ ఆర్డీటీ అనే నినాదంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ చేయకపోవడం వల్ల ఆర్డీటీకి నిధులు రావటం ఆగిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని వెంటనే ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. స్పందించని పక్షంలో రాబోవు కాలంలో ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళతామన్నారు. అదే విధంగా బత్తలపల్లిలో 10వేల మందితో సేవ్ ఆర్డీటీ అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వాల్మీకి సంఘం రాయలసీమ ఇన్చార్జ్ బోయ సాంబశివ, పామాల రమేష్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ సాకే రాంప్రసాద్, బీఎస్పీ ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎఫ్‌సిఆర్ఎను వెంటనే కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, వివి రమణ, కుళ్లాయప్ప డిమాండ్ చేశ్యారు. సంస్థకు సంబందించిన ప్యారిస్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ రెన్యువల్‌ను ఆపివేయడంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనేకమంది పేద విద్యార్థులు, నిరుపేద లు, అనారోగ్య బారిన పడిన వారు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతారన్నారు. సంస్థకు ఎఫ్‌సిఆర్ఎకు అనుమతులు నిలిపివేయడం దుర్మార్గమన్నారు. వెంటనే ఎఫ్‌సిఆర్ఎను కొనసాగించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంత్ కుమార్, రామాంజి, శేఖర, ధనుష్, రాజగోపాల్, పృథ్వీరాజ్, శంకర తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి విశిష్ట కృషిచేసిన ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఆర్‌డిటి సేవలు కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు స్తానిక అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఆర్డీటీకి తిరిగి విదేశీ నిధులు వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. తక్షణమే కూటమి సర్కారు స్పందించి ప్రధాని మోడీ దృష్టికి విషయం తీసుకెళ్లి విదేశీ నిధులు వచ్చే విధంగా చూడాలన్నారు. ఫాదర్ ఫెర్రర్ ఆశయాలు కొనసాగిస్తూ జిల్లాలో పేదలకు సేవలు చేస్తున్న ఆర్డీటీనికాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కన్వీనర్ అఫ్రిద్, అజ్మల్, నాయకులు బాబా, గుల్మన్, మహీర్, కౌశిక్, రాజిక్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



హిందూపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ధర్మవరం రూరల్ : ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎఫ్‌సిఆర్ఎను కొనసాగించాలని సిఐటియు, ఎస్ఎఫ్ఐ ,యుటిఎఫ్ జెవివి ,రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం నాయకులు కోరారు. జెవి. రమణ అధ్యక్షతన బుధవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ . జయచంద్రరెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యతోఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనేకమంది పేద విద్యార్థులు, నిరుపేద అనారోగ్య బారిన పడిన వారు అనేక మంది ఉపాధి పొందుతున్న కార్మికులు, రైతులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతారన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్ఎను కొనసాగించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టీ అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ, ఎస్ హైదర్‌వలి, జెవివి నాయకులు సత్తన్న, లోకేష్ ,చేనేత కార్మిక సంఘం నాయకులు వి వెంకటస్వామి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎం బాబు, ముకుంద, లక్ష్మీ ఓబులేసు, ప్రసాద్, చెన్నకేశవులు, చంద్ర, రమేష్, శ్రీనివాసులు, ఓలప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండలంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బుధవారం పరిశీలించారు. మండల పరిధిలోని బసం గారి పల్లి గ్రామంలో చల్లా శ్రీరాములు రోడ్డు ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఇంటి వద్ద ఉన్నాడు. ఆయనను పల్లె రఘునాథరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామంలో ముక్త వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పల్లె మృతదేహాన్ని సందిర్శంచి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఓడిసి మండలంలోని బావాసుపల్లి, గ్రామానికి చెందిన గంగాధర్ గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పల్లె మృతదేహానికి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, డాక్టర్ జాకీర్ అహమ్మద్, రామానాయుడు, మండల నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-హిందూపురం

మునిసిపల్ పరిధిలోని ఎస్. సడ్లపల్లి గ్రామంలోనిపురాతన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభన ప్రతిష్టాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖరరెడ్డి, గోవిందరెడ్డి,వెంకటేష్ రెడ్డి, నారాయణప్ప, బసప్ప,శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్,క్రాంతి, లక్ష్మన్న, తిమ్మారెడ్డి, శబరీష్, శ్రీనాథ్, వీసీసీ చలపతి, రామప్పతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు, దాతలు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - తనకల్లు

మండల కేంద్రంలోనిబూడిద గడ్డ ఎస్సీ కాలనీలో బుధవారం నిర్వహించిన (సివిల్ రైట్స్ డే) కార్యక్రమంలో పౌరహక్కులపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఆరుద్ర శ్రీనివాస్, తనకల్లు ఎస్ఐ గోపీ, డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున తదితరులు పాల్గొని పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు పాల్గొన్నారు.

అనంత రైతు సేవలో 'శ్రీలక్ష్మీ ట్రేడర్స్'


కల్టివేటర్‌ను చూపుతున్న రైతు

అందుబాటులో అధునాతన వ్యవసాయ పనిముట్లు
శ్రీలక్ష్మీ ట్రేడర్స్ అధినేత సి.భూపాల్

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు గత ఎనిమిది సంవత్సరాలుగా శ్రీలక్ష్మీ ట్రేడర్స్ ద్వారా అధునాతన వ్యవసాయ పరికరాలను నాణ్యతతో అందిస్తున్నట్లు శ్రీలక్ష్మీ ట్రేడర్స్ అధినేత సి.భూపాల్ తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ తమది వ్యవసాయ కుటుంబం అన్నారు. చెన్నంపల్లి నెట్టికంటప్ప, లక్ష్మిదేవికి ఇద్దరు సంతానం అన్నారు. ఇందులో మా అన్న సి.ఆంజినేయులు వ్యవసాయం చేసవారు. ఆయన సాగు సమయంలో పడుతున్న ఇబ్బందులు, కూలీల సమస్యలను తాను కళ్లారా చూసేవాడినన్నారు. ఈ సమస్యను ప్రతి రైతూ అనుభవిన్తుంటాడని భావించి వారి కోసం అధునాత వ్యవసాయ యాత్రీకరణ పరికరాలు అందుబాటులోకి తేవాలని నిశ్చయించుకున్నట్లు చెప్పారు. అందులో భాగంగా 2017వ సంవత్సరంలో అనంతపురం బళ్లారి బైపాస్ మెయిన్‌రోడ్డులో లక్ష్మీట్రేడర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు నాణ్యమైన గుంటకలు, విత్తనగొర్రు, నాలుగు, ఏడుమడకలు, ఇలా రైతులకు ఏది అవసరం అయితే వాటిని రైతులకు నచ్చిన విధంగా తయారు చేయించి అందిస్తున్నట్లు చెప్పారు. ట్రాక్టర్ ట్రాలీలు కూడా తయారు చేయించి అందిస్తున్నట్లు చెప్పారు. హ్యాండ్ స్ప్రేయర్ మెదలుకుని డ్రోన్ స్ప్రేయర్స్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్స్‌ను ప్రముఖ కంపెనీ డీలర్‌షిప్ పొంది రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు వరి నూర్పిడి, వేరుశనగ నూర్పిడి యంత్రాలు, రోటోవేటర్స్‌ను అందుబాటులో ఉంచామన్నారు. లక్ష్మీట్రేడర్స్ సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పట్టుపరిశ్రమ శాఖల ద్వారా అందిస్తున్న సబ్సీడీ వ్యవసాయ పరికరాలనూ అందిస్తున్నట్లు తెలిపారు.


శ్రీలక్ష్మీ ట్రేడర్స్ అధినేత భూపాల్

ప్రశాంతంగా పాలిసెట్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో పాలిసెట్ పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, పాలిసెట్ కోఆర్డినేటర్ హరీష్ బాబు తెలిపారు. పట్టణంలోని బాలాజీ డిగ్రీ కళాశాల, బాల యేసు డిగ్రీ కళాశాల, బాల యేసు జూనియర్ కళాశాల, సప్తగిరి కళాశాల, మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పాలిసెట్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయా సెంటర్ల కు 1859 విద్యార్థులను కేటాయించగా 271 మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పాలిసెట్ స్క్వాడ్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సంబంధిత పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.


పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఇఒ గంగప్ప

రోడ్డు పక్కనే గుంతలు

ప్రజాశక్తి - రొద్దం

రోడ్డు పక్కనే ఉన్న గుంతలు ప్రమాదకరంగా మారాయి. కేబుల్ నెట్ వర్క్ కు తీసిన పెద్ద పెద్ద గుంతలను అలాగే వదిలివేయడంతో అవి ప్రమాదకరంగా మారాయి. పెనుకొండ పావగడ ప్రధాన రహదారిలో పెన్నా నది దాటినా అనంతరం రొద్దం కు వెళ్లే దారిలో వర్షం పడి మట్టి దిగుబడి పోవడం తో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనచోదకులకు ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని వారు ఆందోళన చెందుతున్నారు. సంబందిత కాంట్రాక్టర్లు స్పందించి ప్రమాదాలు జరుగకమునుపే గుంతలకు మట్టి వేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


రోడ్డు పక్కన ఏర్పడన గుంత



ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న నాయకులు

గ్రామీణ ప్రాంతంలో వైద్యశాల ఏర్పాటు హర్షణీయం

ప్రజాశక్తి మడకశిర

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశాల ఏర్పాటు చేయడం హర్షణీయమనితెలంగాణ రాష్ట్రం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్ తెలిపారు. బుధవారం రొళ్ల మండల పరిధిలోని కొత్త పాళ్యం వెంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమం, వైద్యశాల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , కరాటక రాష్ట్రం పట్టనాయకనహళ్లి నంజవ దూత స్వామి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి వైద్యశాల ఏర్పాటు చేయడం వల్ల ఎంతోమంది గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కన్వీనర్ వి ఎ పాండురంగప్ప , జోనల్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, దేవాలయ ధర్మకర్త గోవిందరాజు, మండల కన్వీనర్లు దాసి రడ్డి , మద్దనకుంటప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మడశిరలో భూ సర్వే ఆపాలి : ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి-పెనుకొండ

మడకశిర మండలం సి. కోడిగే పల్లి, కేతేపల్లి తదితర గ్రామాలలో రెవిన్యూశాఖ చేపట్టిన భూముల సర్వే ను ఆపాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పెనుకొండ ఆర్డివో ఆనంద్ కుమార్‌కు బుధవారం సమర్పించారు. ఈసందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం రసాయి కంపెనీ పరిశ్రమలు ఏర్పాటుకు తక్కువ ధరకు భూములు తీసుకున్నారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని మాయ మాటలు చెప్పారని ఇంతవరకు పరిశ్రమలు పెట్టలేదని,ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. 10ఏళ్లుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములు తిరిగి వారికే ఇవ్వాలన్నారు. ఈ విషయంపై రైతులతో పాటు రైతు సంఘం నాయకులు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ భూములు సర్వే చేస్తామని రెవెన్యూ అధికారులు వస్తున్నారని సర్వే చేయడం వల్ల రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు సర్వేను నిలుపుదల చేయాలని ఆయన ఆర్డీవోని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, నరసింహ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

సజావుగా మండలమీట్

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలకేంద్రంలో ఎంపిపి రమణారెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. ఈసందర్భంగా పలువురు సభ్యులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కె. పూలకుంట పంచాయతీ దాముగుండ్లపల్లిలో నీటి సమస్య ఉందని సమస్యను పరిష్కరించాలని ఎంపిటిసి కోరారు. స్పందించిన ఎంపిడిఒ రఘునాథగుప్త మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. మండలంలోని 13 పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీ పదివేల రూపాయల ప్రకారం మెయింటెనెన్స్ ఖర్చు లు మంజూరైనట్లు తెలిపారు. ఆయా గ్రామ సర్పంచులు డాక్టరు కలిసి ఈ మెయింటెన్స్ డబ్బులను వాడుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి

ప్రజాశక్తి - పావగడ

పట్టణంలోని తాలూకా కార్యాలయంలో బుధవారం బసవేశ్వర జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగాతహశీల్దార్ వరదరాజు బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బసవన్న 12వ శతాబ్దంలో సామాజిక సమానత్వానికి నాంది పలికిన గొప్ప విప్లవకారుడు, సామాజిక విప్లవానికి మార్గదర్శకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 తహశీల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ అధికారి రాజగోపాల్, గ్రామ పరిపాలన అధికారులు ఈరన్న గొర్నాల్, రాజేష్, రవికుమార్, సిబ్బంది పద్మ, బలరాం, అస్లాం, లింగాయత్ సంఘం నాయకులు కార్తీక్ రాజు, నాగభూషణ్, శ్రేయాస్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్ఠాపన

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలంలో దామవాళ్లపల్లిలో శ్రీలక్ష్మి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి బిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్. బత్తల హరిప్రసాద్ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బీసీ. నాయకులు , దశరథ నాయుడు, నరసింహులు, శీనా తల్లిపల్లి, పోలీసు రెడ్డప్పా, దొడ్డప్ప, రమణ, రాజప్ప, రాజశేఖర్, శ్రీనివాసులు, గోవిందు తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - కొత్తచెరువు

పుట్టపర్తి మండలం వెంకట గారి పల్లి కి చెందిన రిటైర్డ్ ఎస్ఐ, వైసిపి సీనియర్ నాయకులు గోవిందప్ప రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని కొత్తచెరువులోని ఆయన నివాసగృహానికి బుధవారం తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, వైసిపి నాయకులు పాదయాత్ర వాల్మీకి శంకర్, ఒలిపి పెద్దన్న, ఆవుల అశోక్, పుట్టపర్తి నాయకులు గంగాద్రి, ఈశ్వరయ్య, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



డాక్టరేట్ పట్టాతో గౌస్‌లాజం

గౌస్ లాజంకు డాక్టరేట్

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండంలోని కమ్మవారి పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, ఫ్యాప్టో సెక్రటరీ కట్టుబడి గౌస్ లాజమ్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. విద్యారంగంలో, సామాజిక కార్యకర్తగా విశేషకృషి చేసినందుకు అమెరికన్ మెరిట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం విశాఖపట్నంలోని పబ్లిక్ లైబ్రరీ సమావేశ మందిరంలో గౌరవ డాక్టరేట్‌ను అందజేసినట్టు కట్టుబడి గౌస్ లాజమ్ తెలిపారు.

పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించొచ్చు



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న పవన్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - కదిరి అర్బన్

పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చునని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి డీఎస్సీ అభ్యర్థులకు సూచించారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోంలో కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మద్దిమడుగు నాగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి పవన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 350 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. 6 మాసాల కాలంలో డీఎస్సీ అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందించారు. ఎక్కడా లేని విధంగా కదిరిలో కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణా తరగతులు నిర్వహించడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు, కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ నాగేష్‌కు పవన్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఉచిత శిక్షణ తరగతులకు సహకరించిన ఉపాధ్యాయులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. స్పేస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ మాట్లాడుతూ కదిరి ప్రాంతంలో ఉచిత డీఎస్సీ శిక్షణ నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతులకు హాజరైన డీఎస్సీ అభ్యర్థులకు పవన్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ చేతుల మీదుగా డీఎస్సీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలోనే ఉచిత డీఎస్సీ తరగతులకు సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయులు వెంకట రమేష్, నారాయణ, తాజుద్దీన్, శ్రీధర్ రెడ్డి, శివశంకర్ విశ్వనాథ్ పవన్ కుమార్ రెడ్డి స్పేస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ చేతుల మీద ఘనంగా సత్కరించారు.

షాపింగ్ గదులకు వేలం పాట నిర్వహించాలి

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో షాపింగ్ గదులకు గడువు ముగిసినా వేలం పాటలు నిర్వహించ పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామపంచాయతీకి చెందిన 49 గదులకు గాను ఏప్రిల్ 19వ తేదీ 25 షాపింగ్ గదులకు వేలం పాటలు నిర్వహించారు. మిగతా 24 గదులకు వేలం పాటలు నిర్వహించాల్సి ఉండగా గడువు పూర్తయిన అధికారులు వేలం పాటలు నిర్వహించ పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ షాపింగ్ గదుల వ్యాపారులు బకాయిలను చెల్లిస్తేనే వేలం పాటలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే వారు బకాయిలను ఇప్పటివరకు చెల్లించలేదు దీనితో ఆ గదులను ఖాళీ చేయించి వేలంపాటలు నిర్వహించాల్సింది. అయితే వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఒత్తిళ్లతో ఎవరి రూము వారికే ఇవ్వాలన్న డిమాండ్లు ఉన్నట్లు తెలుస్తోంది.బకాయిలు ఉన్నవారు అంత డబ్బు తాము చెల్లించలేమని తెగేసి చెబుతున్నారు. వేలం పాటలు నిర్వహించ పోవడం వలన పంచాయితీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ వేలంపాటలు నిర్వహించి పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని గ్రామ ప్రజలు కోరారు. ఎంపీడీవో నటరాజు, వివరణ కోరగా బకాయిలు వ్యాపారులు చెల్లించనందున ఈ వేలం పాటలు నిర్వహించలేదన్నారు. ఈ బకాయిలు చెల్లిస్తే వేలం పాటలు నిర్వహిస్తామన్నారు.

రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణంలోని గంగిరెడ్డి పల్లె మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మైనుద్దీన్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం స్థానిక ఎంఆర్‌సిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్ణప్ప , కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్నకృష్ణ, డి సి ఈ బి చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఉర్దూ ఎఎంఒ మాలిక్, మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, యుటిఎఫ్ నాయకులు డి శ్రీనివాసులు, వి. శ్రీనివాసులు, సి. తాహేర్ వలి, ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మైనుద్దీన్ విద్యాపరమైన సేవలను కొనియాడారు. పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధాన ఉపాధ్యాయురాలు షమీం భాను, జనార్ధన్ మధుసూదన్ రెడ్డి రాజేష్, కాజా మొహియుద్దీన్, సురేష్, రమేష్, సుధాకర్, భార్గవ, ఫయాజ్, జబిఉల్లా, బ్రహ్మేంద్ర, రమణారెడ్డి, శంకర్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు

ప్రజాశక్తి - లేపాక్షి

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు స్థానిక ఎన్ఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు నాగరాజు, కుళ్లాయప్ప తెలిపారు. మండలంలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


మే డే వేడుకలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువులోని నాలుగు రోడ్ల కూడలిలో గురువారం నిర్వహించే మే డే వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముత్యాలు కోరారు. గాంధీనగర్ పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి జెండాను ఎగరవేయడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి వీఆర్ఏలు, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు, హమాలీలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.


వి.శ్రీనివాసరావు
సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి
జి.ఓబులు
సిపిఎం పార్టీ
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు
వి.రాంభూపాల్
సిపిఎం పార్టీ
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు
ఇ.ఎస్.వెంకటేష్
సిపిఎం పార్టీ
జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
1st MAY
సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గారికి,
సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులు గారికి
సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ గారికి,
సిపిఎం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
ఇ.ఎస్.వెంకటేష్ గారికి, మండల సిపిఎం పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, ప్రజా సంగాల నాయకులకు, కార్మికులకు,
రైతు సోదరులకు, మండల ప్రజలకు మేడే శుభాకాంక్షలు
అంకె ముత్యాలప్ప
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి
జిల్లా భవన నిర్మణ సంఘం కోశాధికారి,
ఇరగంపల్లి గ్రామం, కొత్తచెరువు మండలం
శ్రీ సత్యసాయి జిల్లా. సెల్: 9392666282



మేడే శుభాకాంక్షలు
గోల్డెన్ తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్
శ్రీ కంఠం సర్కిల్, అనంతపురం. సెల్: 9949262459, 9666362641
MAY day
ప్రపంచ కార్మికులారా ఏకంకండి! పోరాడితే పోయేదేమిలేదు
బానిస సంకెళ్లు తప్పా అని ఎందరో మహానీయుల త్యాగాల ఫలితమైన
మేడే సందర్భంగా కార్మికులందరికీ మా హార్దిక శుభాకాంక్షలు.
HALEEM
MUTTON Golden Taj CHICKEN
250 Golden Taj Family Restaurant 180
HALEEM
ప్రొ॥సయ్యద్ అలీ
గోల్డన్ తాజ్ రెస్టారెంట్,
అనంతపురం.


మేడే శుభాకాంక్షలు
కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు నిరంతరం
పోరాడుతున్న కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు,
కార్యకర్తలకు, "మేడే" శుభాకాంక్షలు...
ఎమ్.అక్కలప్ప
పారిశుద్ధ్య కార్మికుల
మండల అధ్యక్షులు
కె.నరసింహులు
పారిశుద్ధ్య కార్మికుడు
గాండ్లపెంట
ఎమ్.ఆంజినేయలు
పారిశుద్ధ్య కార్మికుడు
గాండ్లపెంట
ఎమ్.కదిరప్ప
పారిశుద్ధ్య కార్మికుడు
గాండ్లపెంట
ఎన్.గంగులప్ప
పారిశుద్ధ్య కార్మికుడు
తూపల్లి
కె.అనిల్ కుమార్
పారిశుద్ధ్య కార్మికుడు
వేపరాల
బి.దొడ్డప్ప
పారిశుద్ధ్య కార్మికుడు
వేపరాల
పారిశుద్ధ్య కార్మికుల యూనియన్, గాండ్లపెంట మం॥


కార్మికులారా ఏకంకండి
మేడే
Reg No: 1949
కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి
కదిరి తాలూక భవణ నిర్మాణ కార్మికుల సంఘం
May Day
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మేడే సందర్భంగా ప్రతి ఒక్క కార్మికుడికి అన్ని వర్గాల వారికి,
కర్షకులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు..
MAY day
ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి పోరాడి సాధించుకున్న మేడే రోజున ప్రతి ఒక్క కార్మికుడికి హక్కులు
ప్రభుత్వ ఫలాలు అందాలని ఆశిస్తూ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కార్మికులారా హక్కులకై ఏకంకండి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి
కార్మికులకు కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందుతాయని ఆశిస్తున్నాము.
ప్రభుత్వ పరంగా కార్మికులకు గృహ నిర్మాణాలు, ఈహెచ్ఎస్ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు
అందించాలని కోరుతున్నాము.


మేడే శుభాకాంక్షలు
కార్మిక, కర్షకులకు, అధికారులకు, అనధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు.
ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకొనుటకు
చేయిచేయి కలుపుదాం... రండి.... కదలిరండి....
కె. నాగభూషణం,
రాష్ట్ర అధ్యక్షులు,
ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్
ఉమామహేశ్వరరావు
రాష్ట్ర కార్యదర్శి,
ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్
A.P. మున్సిపల్ వర్కర్స్ &
ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు)
అనంతపురం జిల్లా మున్సిపల్ &
ఉద్యోగ కార్మిక సంఘం (సి.ఐ.టి.యు)
ఏటీఎం నాగరాజు
జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు
ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్


ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ప్రపంచంలోని కార్మికులు, శ్రమజీవులు ఐక్యం కావాలని
కోరుకున్న దినం మేడే.. మున్సిపల్ ఉద్యోగులకు,
మహిళా కార్మికులకు,కర్షక, శ్రమజీవులకు,
"మేడే" శుభాకాంక్షలు
MAY day
శ్రీమతి లక్ష్మి నరసమ్మ
రాష్ట్ర కమిటీ సభ్యురాలు,
ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ యూనియన్
(సిఐటియు) అనంతపురం జిల్లా
కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి !
ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయూస్ ఫెడరేషన్
(సిఐటియు) , అనంతపురం జిల్లా


మేడే శుభాకాంక్షలు
CITU
కె.నాగభూషణం
రాష్ట్ర అధ్యక్షులు
ఎ.టి.ఎమ్.నాగరాజు
అనంతపురం జిల్లా అధ్యక్షులు
MAY day
తమ హక్కుల కోసం పని గంటల అమలు కోసం పోరాడి సాధించుకొన్న సందర్భంలో ఎందరో కార్మికులు
అమరవీరులైయ్యారు. వారికి జోహార్లు అర్పిస్తూ..కార్మికులు జరుపుకొంటున్న "మేడే" శుభాకాంక్షలు
కె.సూర్యనారాయణ
గుత్తి మున్సిపాలిటీ అధ్యక్షుడు
ఎన్.రామాంజినేయులు
గుత్తి మున్సిపాలిటీ కార్యదర్శి
కె.మహేష్
ఉపాధ్యక్షుడు, గుత్తి
టి.సుంకన్న
సహాయక కార్యదర్శి, గుత్తి
కె.బాలరంగన్న
కోశాధికారి, గుత్తి
ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ & ఫెడరేషన్ (సిఐటియు) , గుత్తి సంఘం


May Day
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం
కష్టజీవుల సేద్యంపై శ్రమించిన ఎర్రని సూర్యకిరణం "మేడే"
కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూలీలకు "మేడే" శుభాకాంక్షలు
వ్యవసాయశాఖ కార్యాలయ సిబ్బంది, అనంతపురం జిల్లా


మేడే
శుభాకాంక్షలు
కార్మిక, కర్షకులకు, అధికారులకు,
అనధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలతో మీ..
FOLLOW ME ON
చిట్టి ముత్యాలు మటన్ బిర్యానీ
Home Delivery
కాల్ / వాట్సాప్
08494-228899
99855 86875
89198 67813
పై నంబర్లకు ఫోన్ చేసిన లేదా వాట్సాప్ ద్వారా ఆర్డర్ చేసిన డోర్ డెలివరీ ఇవ్వగలము
శ్రీ కృష్ణా గ్రాండ్ ఏ/సి ఫ్యామిలీ రెస్టారెంట్
గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా, బైపాస్ రోడ్డు, కదిరి -515591


మేడే శుభాకాంక్షలతో...
పగలు, రాత్రి భేదం లేకుండా
నిరంతరం శ్రమించే
కార్మికులకు శుభాకాంక్షలు...
రామారావు
చిలకొండయ్యపల్లి
తాడిమర్రి మండలం


మేడే
శుభాకాంక్షలు
May Day
కార్మిక, కర్షకులకు, అధికారులకు,
అనధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలతో మీ..
పుల్లారెడ్డి
ఫీల్డ్ అసిస్టెంట్, దాడితోట, తాడిమర్రి



MAY day
మేడే శుభాకాంక్షలు
ప్రపంచంలోని కార్మికులు, శ్రమజీవులు ఐక్యం కావాలని
కోరుకున్న దినం మేడే...
కార్మిక, కర్షక, శ్రమజీవులకు, వర్కర్లకు, కార్మిక లోకానికి
మేడే శుభాకాంక్షలు.
ఎస్.మహబూబ్ బాషా
తలుపుల నూతన కన్వినింగ్ కమిటీ సభ్యులు,
తలుపుల మండలం కన్వీనర్
సుసీలమ్మ
కో కన్వీనర్, తలుపుల మండలం
హుస్సేన్ బి
కో కన్వీనర్, తలుపుల మండలం


మేడే కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలతో...
May Day
ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో
పనిచేసే
కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్
ఉద్యోగులకు వివిధ రంగాల్లో
పనిచేసే ప్రతి కార్మికునికి
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
తెలుపుతూ...
నార్పల మండల ప్రజలు


May Day
మేడే
శుభాకాంక్షలు
తమ హక్కుల కోసం పని గంటల
అమలు కోసం పోరాడి సాధించుకొన్న
సందర్భంలో ఎందరో కార్మికులు
అమరవీరులైయ్యారు.
వారికి జోహార్లు అర్పిస్తూ..
కార్మికులు జరుపుకొంటున్న
"మేడే" శుభాకాంక్షలు
తెలుపుతూ.. మీ..
తహశీల్దార్ కార్యాలయ
సిబ్బంది,
గుంతకల్లు మండలం


MAY day
మేడే
శుభాకాంక్షలు
కార్మిక, కర్షకులకు,
అధికారులకు,
అనధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
కార్మికుల దినోత్సవ
శుభాకాంక్షలతో
మీ..
హేమంత్
ఫీల్డ్ అసిస్టెంట్,
మర్రిమేకలపల్లి,
తాడిమర్రి


May Day
మేడే
శుభాకాంక్షలు
కార్మిక, కర్షకులకు, అధికారులకు,
అనధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలతో మీ..
ముసుగు విశ్వనాథ్
ఫీల్డ్ అసిస్టెంట్, తాడిమర్రి


కార్మికుల
ఐక్యత వర్థిల్లాలి...
మేడే వర్థిల్లాలి ...
ఈ మేడే సాక్షిగా సాధించుకున్న
చట్టాల అమలుకు, హక్కుల సాధనకు,
సమస్యల పరిష్కారానికి కార్మికులంతా
ఒక్కటై నినదిద్దాం.. కార్మికులారా ఏకంకండి!
ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, కర్షక
విద్యార్థి మేదావులకు, కార్మిక పక్షాన నిలిచే
వామపక్ష ప్రజా సంఘాల నాయకులందరికీ
పేరుపేరునా మేడే దినోత్సవ శుభాకాంక్షలు
అధ్యక్ష / కార్యదర్శులు
APNGO'S
అసోసియేషన్
హిందూపురం, తాలూకా.


కార్మికులందరికీ
మేడే శుభాకాంక్షలు
పోరాడి సాధించుకొన్న కార్మికుల హక్కులను పరిరక్షించుకొందాం.
నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తాం.
కార్మికుల ఐక్యత వర్థిల్లాలి.
MAY day
కార్మిక, సమస్యలకై కార్మిక లోకం ఏకమై
కార్మికుల హక్కుల సాధనకై
పోరాడుతున్న కార్మిక లోకానికి కార్మిక
విప్లవ దినోత్సవ శుభాకాంక్షలు.
మున్సిపల్ శానిటేషన్ & ఉద్యోగుల సిబ్బంది, కదిరి పురపాలక సంఘం


మేడే శుభాకాంక్షలు
లేబర్ కోడ్‌ను
రద్దు చేయాలి
కార్మిక, కర్షకులకు,
అధికారులకు,
అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
కార్మికుల
దినోత్సవ
శుభాకాంక్షలు.
సిఐటియు ప్రీకాట్ బి వర్కర్స్ యూనియన్, కోడిగెనహళ్లి
పరిగి మండలం


మేడే
శుభాకాంక్షలు
MAY day
కార్మికులు తమ రక్తాన్ని చిందించి
సాధించుకున్న హక్కుల పరిరక్షణకు
నిరంతరం పోరాడుతున్న కార్మిక,
కర్షక సమస్యల పరిష్కారానికి
కృషి చేస్తున్న
నాయకులకు, కార్యకర్తలకు,
మేడే శుభాకాంక్షలు...
మీ శ్రేయోభిలాషి, అనంతపురం నగరము


మేడే
శుభాకాంక్షలు
CITU
కార్మికులు తమ రక్తాన్ని చిందించి
సాధించుకున్న హక్కుల
పరిరక్షణకు నిరంతరం
పోరాడుతున్న కార్మిక, కర్షకుల
సమస్యల పరిష్కారానికి కృషి
చేస్తున్న నాయకులకు,
కార్యకర్తలకు, "మేడే" శుభాకాంక్షలు...
కార్మికుల ఐక్యత వర్థిల్లాలి!
లేపాక్షి మండల ప్రజలు


May Day
మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికులారా ఏకంకండి!
పోరాడితే పోయేదేమిలేదు
బానిస సంకెళ్లు తప్పా అని ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమైన
మేడే సందర్భంగా కార్మికులందరికీ మా హార్దిక శుభాకాంక్షలు.
ఆశా వర్కర్స్ యూనియన్
రొద్దం మండలం


May Day
మేడే శుభాకాంక్షలు
కార్మిక, కర్షకులకు, అధికారులకు, అనధికారులకు,
శ్రేయోభిలాషులకు, కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు.
శ్యాపురం పొలం సాగు రైతులు
చిన్న అంజన్నప్ప, రామాంజనమ్మ
అనితమ్మ, శారత, రత్నభాయ్,
తిప్పే స్వామి, జయమ్మ, రామాంజనప్ప,
కప్పల నరసింహులు
జె.నారాయణ
వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా కమిటీ సభ్యులు, రొద్దం


కార్మిక దినోత్సవ శుభాకాంక్షలతో...
1 MAY
పెద్దకోట్ల సచివాలయ సిబ్బంది
తాడిమర్రి మండలం
ఎ.ధనలక్ష్మి
పంచాయతీ సెక్రటరీ, పెదకోట
ధనుంజయ్
పంచాయతీ సెక్రటరీ
వి.మీనా
మహిళా సంరక్షణ కార్యదర్శి
దేవర తిరుపతయ్య
ఇంజనీరింగ్ అసిస్టెంట్
బి.చౌడప్ప
డివిజల్ అసిస్టెంట్
శరత్ కుమార్
విలేజ్ సర్వే అసిస్టెంట్
రేష్మ, ఏఎన్ఎం
శ్రీకాంత్‌రెడ్డి
విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్
జి.శంకరయ్య
వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్
జి.రామాంజనేయులు
విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్


ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కార్మికులకు, కర్షకులకు,
శ్రేయోభిలాషులకు,
సివిల్ సప్లయ్ కార్మికులకు
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
1 MAY
కె.రామదాసు
జిల్లా సివిల్ సప్లయ్
స్టాక్ పాయింట్ జిల్లా కార్యదర్శి
బుక్కపట్నం, శ్రీ సత్యసాయి జిల్లా.


మేడే శుభాకాంక్షలు
May Day
కార్మిక, కర్షకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలతో మీ..
వి.నిర్మల
సిపిఎం మండల కార్యదర్శి, గుత్తి
బి.రామకృష్ణ
రైతు సంఘం నాయకుడు, గుత్తి
ఎన్.రేణుక
ఐద్వా మండల కార్యదర్శి, గుత్తి
యు.మల్లికార్జున
కెవిపిఎస్ మండల కార్యదర్శి, గుత్తి
ఎం.మల్లేష్
సిఐటియు మండల అధ్యక్షుడు, గుత్తి
సి.రమేష్
ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు, గుత్తి


May Day
మేడే శుభాకాంక్షలు
కార్మిక, కర్షకులకు, అధికారులకు, అనధికారులకు,
సివిల్‌సప్లై హమాలీలకు, సిఐటియు నాయకులకు,
శ్రేయోభిలాషులకు, కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు.
ఏపి సివిల్ సప్లైయ్ హమాలీ
యూనియన్ (సిఐటియూ), పెనుకొండ


UTF
మేడే శుభాకాంక్షలు
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు,
యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల,
పట్టణ నాయకులకు, కార్యకర్తలకు,
కార్మిక, కర్షకులకు, మిత్రులకు
కార్మిక దినోత్సవ
శుభాకాంక్షలు.
శెట్టిపి జయచంద్రారెడ్డి
యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా అధ్యక్షులు
శ్రీ సత్యసాయి జిల్లా
ఎమ్.సుధాకర్
యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,
శ్రీ సత్యసాయి జిల్లా


సర్వేజనా సుఖినోభంతు..
మేడే
శుభాకాంక్షలు
MAY day
రుక్మిణి పాండురంగ స్వామి ఆశిస్సులతో
కార్మికులకు "మేడే" శుభాకాంక్షలు
అందరూ సురక్షితంగా ఉండాలని
సుఖ సంతోషాలతో జవనం
గడపాలని కోరుకుంటూ
ఇట్లు..
ఉంతకల్లు రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం,
బొమ్మనహాల్ మండం


ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
MAY day
ప్రపంచంలోని కార్మికులు, శ్రమజీవులు ఐక్యం
కావాలని కోరుకున్న దినం మేడే..
మున్సిపల్ ఉద్యోగులకు,
కార్మికులకు, కార్మిక కర్షక, శ్రమజీవులకు,
కార్మిక లోకానికి
"మేడే" శుభాకాంక్షలు
సత్యనారాయణ,
లేబర్ ఆఫీసర్,
కార్మికశాఖ, పెనుకొండ


మేడే శుభాకాంక్షలు
అడవికి నిప్పు - మనిషికి ముప్పు
అడవిలో అగ్గిపడుటవలన తరతరలుగా పెంచి
పోషించిన వృక్షజాతి మరియు జంతు జాతి
నశించి పోవును. కావున వేసవి కాలంలో అడవిలో
అగ్గి పడకుండా అటవీశాఖకు సహరించ ప్రార్థన.
అడవిలో నిప్పు నివారణకు సహకరించండి
అడవులను మరియు వన్యప్రాణులను కాపాడండి
అటవీ శాఖకు సహకరించండి
తగిన పారితోషికం పొందండి
అడవిలో అగ్గి నివారణకు
క్రింది వాటిని నిషేధించడమైనది
కార్మిక, కర్షక హక్కుల
కోసం పోరాడుదాం...
హక్కులను సాధిద్దాం...
మేడే సందర్భంగా
ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు
మేడే
శుభాకాంక్షలు....
అడవిలో నిప్పు పెట్టిన వారికి
జిల్లా అటవీశాఖ కార్యాలయ సిబ్బంది, అనంతపురం


మేడే
శుభాకాంక్షలు
MAY day
కార్మిక, కర్షకులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు.
ఇట్లు
మీ శ్రేయోభిలాషి
అనంతపురం